

# సూర్య



నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 28 | నవంబర్ | 2025 | పేజీలు : 20


# ప్రతిష్టాత్మకం

విజయమే లక్ష్యంగా ప్రధాన పార్టీల వ్యూహాలు

టికెట్ల కోసం ఆరాటం

నేతల చుట్టు ప్రదక్షిణలు

ఉమ్మడి జిల్లాలో వేడెక్కిన స్థానిక సమరం

**సూర్యా బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 27, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో పల్లెల్లో రాజకీయ సందడి నెలకొంది. ప్రధాన రాజకీయ పార్టీల కసరత్తు ముమ్మరం చేశాయి. పార్టీ గుర్తులపై జరిగే ఎన్నికలు కాకున్నా గ్రామాల్లో పట్టు సాధించాలనే లక్ష్యంతో పోరు సన్నాహాలు మొదలయ్యాయి. ప్రధాన రాజకీయ పార్టీల నుంచి టిక్కెట్లు దక్కించుకునేందుకు మిగతా 2లో..

---

## మహమూద్ పట్నం ఎన్నికలకు హైకోర్టు బ్రేక్

ఈ నెల 29 వరకు స్టే విధించిన హైకోర్టు


CASE DETAILS

PRIMARY DETAILS

Category

CONNECTED MATTERS

VAKALATH

2లో

## మేడారం మహా జాతరను సమన్వయంతో విజయవంతం చేద్దాం

చెడు వ్యసనాల అలవాట్లపై అవగాహన సదస్సులు

పశువుల అక్రమ రవాణాలను నిలిపివేస్తాం

జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్




2లో



## కిష్టాపురం ఏకగ్రీవ సర్పంచ్ గా కొండం రంగారెడ్డి

2లో



2లో

## పకడ్బందీ ఏర్పాట్లతో పంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిద్దాం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

## మండలంలో ఏకగ్రీవమైన గ్రామపంచాయతీ



7లో..


# ప్రతిష్టాత్మకం

మొదటి పేజీ తరువాయి..

పోటీ చేసే అభ్యర్థులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అయితే అధికార కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులు స్థానిక ఎమ్మెల్యేలను ప్రసన్నం చేసుకుంటున్నారు. బిఆర్ఎస్ నుంచి టిక్కెట్లు ఆశించేవారు మాజీ ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. బిజెపి టిక్కెట్లు ఖరారు చేసేందుకు నియోజకవర్గ ఇన్చార్జిలతో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నారు. అయితే ప్రధానంగా అధికార కాంగ్రెస్ బిజెపి , బిఆర్ఎస్ కు చెందిన ముఖ్య నేతలు గ్రామాల వారిగా గెలుపు గుర్రాల కోసం ఆరా తీస్తున్నారు. సర్పంచుకు పోటీ చేసే అభ్యర్థుల పూర్వపరాలు, బలబలాలు, చరిష్మా, సేవలపై సమాచారం సేకరిస్తున్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక గెలుపుతో కాంగ్రెస్ శ్రేణులలో జోష్ నేలకోనగా అదే దూకుడును కొనసాగించేలా నాయకులు ముందస్తు ప్రణాళికతో పోరుబాట పట్టారు. ఇదే క్రమంలో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటి పూర్వవైభం దిశగా నడవాలనే లక్ష్యంతో బిఆర్ఎస్, బిజెపి పంచాయతీ పోరులో విజయం సాధించడం ద్వారా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేలా ముఖ్య నేతలు దృష్టి సారించారు. పంచాయతీ పోరును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి ముఖ్య నేతలు వ్యూహాలకు పదునుపెట్టారు. తాము బలపరిచిన అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా రూపొందించుకున్న ప్రణాళికలు పక్కాగా అమలయ్యేలా తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీంతో గ్రామపంచాయతీ పోరుతో గ్రామాల్లో రాజకీయం వేడెక్కింది. పలు ప్రాంతాల్లో సర్పంచ్ వార్డు అభ్యర్థులకు పోటీ చేసే వారు ఇప్పటికే ఇంటింటా ప్రచారం మొదలుపెట్టారు. కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్ బిజెపి గ్రామాల్లో విస్తృత పర్యటనకు రంగం సిద్ధం చేసు కోవడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది.

## కిష్టాపురం ఏకగ్రీవ సర్పంచ్ గా

## కొండం రంగారెడ్డి



రాయపర్తి నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో ని కృష్టాపురం జనరల్ కావడంతో గ్రామానికి చెందిన కొండం రంగారెడ్డిని గురువారం గ్రామస్తులు ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకున్నారు గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేసిన కొండ బ్రదర్స్ చేసిన సేవలకు గుర్తుగా ఆయనను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా సర్పంచిగా ఎన్నుకున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి మండలంలోని ఆదర్శంగా ముందుకు తీసుకెళ్తానని అన్నారు

## మహమూద్ పట్నం ఎన్నికలకు హైకోర్టు బ్రేక్

### ఈ నెల 29 వరకు స్టే విధించిన హైకోర్టు

కేసముద్రం,నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం లోని మహమూద్ పట్నం పంచాయతీ ఎన్నికలకు బ్రేక్ పడింది. గ్రామ పంచాయతీలో మొత్తం 576 ఓటర్లు ఉండగా ఇందులో 199 మంది ఎస్సీలు, 358 మంది బీసీలు,13 మంది ఓసీలు,7 గురు ఎస్టీ కులానికి చెందిన ఓటర్లు ఉండగా గ్రామ సర్పంచ్ తో పాటు 3 వార్డులను ఎస్టీలకు రిజర్వ్ చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ గ్రామానికి చెందిన మిట్ట గడుపుల యాకూబ్ తో పాటు పలువురు వ్యక్తులు బుధవారం హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆరుగురు ఓటర్లు ఉన్న ఎస్టీలకు ఒక సర్పంచ్ ,మూడు వార్డులు ఎలా రిజర్వ్ చేస్తారు..? ఒకే వార్డులో ఆరుగురు ఎస్టీ ఓటర్లు ఉంటే మిగతా రెండు వార్డు సభ్యులను ఎలా ఎంపిక చేస్తారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ మహమూద్ పట్నం లో స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు ఈ నెల 29వ తేదీ వరకు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ నెల 27 నుండి 29వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగనుండగా మహమ్మద్ పట్నం గ్రామంలో స్థానిక సంస్థలు ఎన్నికలకు హైకోర్టు స్టే ఇవ్వడం పట్ల ఆ గ్రామంలో పంచాయతీ ఎన్నికలు జరుగుతాయా..? లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

# మేడారం మహా జాతరను సమన్వయంతో


# విజయవంతం చేద్దాం



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 27 (మేజర్ న్యూస్): జనవరి 28 నుండి 31 వరకు జరగనున్న మేడారం మహా జాతరను పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది, జిల్లా యంత్రాంగంతో కలసి సమన్వయంగా విజయవంతం చేద్దామని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ అన్నారు. గత జాతర సందర్భంగా జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అందరితో కలిసి ముందుకు సాగుతున్నామని అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో పాత్రికేయులతో సమన్వయ కమిటీ సమావేశం ఓ ఎస్ డి శివం ఉపాధ్యాయ, డి.ఎస్.పి రవీందర్ లతో కలిసి ఎస్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆర్ కేకన్ మాట్లాడుతూ రానున్న మహా జాతరకు కోటి 50 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడానికి పదివేల మంది పోలీస్ సిబ్బంది నియమిస్తున్నామని, మేడారంలోని అమ్మవార్ల గద్దల వద్ద మాస్టర్ ప్లాన్ తో పనులు కొనసాగుతున్నాయని వివరించారు. జాతర సందర్భంగా అమ్మవార్లను దర్శించుకోవడానికి అందరికీ ఒకే నిబంధనలు ఉంటాయని, 99 శాతం ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుందామని తెలిపారు. గతంలో రెండు జాతర సందర్భంగా పనిచేసిన అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నానని, భక్తులకు ఇబ్బంది కలగకుండా అమ్మవార్లను దర్శించుకోవడానికి గతంలో ఉన్న క్యూలైన్లకు అదనంగా మరో ఐదు క్యూలైన్లను ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. 8 క్యూ లైన్ ల ద్వారా భక్తులను అమ్మవార్ల దర్శనం కోసం అనుమతించి మూడు గేట్ల ద్వారా బయటికి పంపించడం జరుగుతుందని, జిల్లా పోలీసు యంత్రాంగం తీసుకునే నిర్ణయాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. జాతర సందర్భంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయబోతున్నామని, ప్రత్యేక నినాదంతో రోడ్డు ప్రమాదాలు జరగకుండా భక్తులకు వివరించడం జరుగుతుందని అన్నారు. జాతర సందర్భంగా ఇతర సమయాలలో పలు రకాల వాహనాలు వేగంగా వెళ్లకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగు జిల్లాలో గంజాయి అమ్మకాలు జరగకుండా నిఘా ఏర్పాటు చేయబోతున్నామని, చెడు వ్యసనాలపై యువకులకు అవగాహన కలిగించడానికి కళాబృందాలచే అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. అక్రమంగా ఇసుక, ఎర్ర మట్టి, ఇతర వస్తువులను అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని, పలు రకాల పశువులు జాతీయ రహదారిపై రాకుండా వాటికి సంబంధించిన యజమానులకు ముందు సమాచారం అందించి వినని పక్షంలో పశువులను గోశాలకు తరలిస్తామని అన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు ములుగు జిల్లాలో పలు రకాల పనులు చేయడానికి వచ్చిన సందర్భంలో వారి వివరాలను పూర్తిగా సేకరించాలని, దీంతో పలు సంఘటనలు చోటు చేసుకోకుండా అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మేడారం జాతర సందర్భంగా పాత్రికేయులు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయడంతో పాటు వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడానికి ఆలోచిస్తామని, జాతర విషయంలో పాత్రికేయులు సహకరించాలని కోరారు. ఎలాంటి సంఘటనలు జరిగిన తన దృష్టి కానీ ఇతర అధికారులు దృష్టి గానీ తీసుకపోవాలని, ప్రతి విషయాన్ని భూతద్దంలో చూపించకుండా సమస్య పరిష్కారం కోసం పాత్రికేయులు సూచనలు సలహాలు ఇవ్వాలని అన్నారు.

# పకడ్బందీ ఏర్పాట్లతో పంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిద్దాం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ, నవంబర్ 27 ,మేజర్ న్యూస్ సూర్య: త్వరలో నిర్వహింబడే గ్రామ పంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకుగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అధికారులకు సూచించారు. గురువారం నెలవారి నేర సమీక్షా సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్కు చెందిన పోలీస్ అధికారులు పాల్గన్న ఈ సమావేశంలో ముందుగా త్వరలో మూడు విడతలు జరగబోయే పంచాయతీ ఎన్నికలను సజావు నిర్వహించేందుకు గాను తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, పోలీస్ స్టేషన్ వారిగా ఎన్నికలు జరిగే గ్రామ పంచాయితీల వివరాలతో పాటు సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధించిన స్టేషన్ వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి ప్రణాళికబద్ధంగా పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు ముందస్తూ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నామినేషన్ మొదలుకొని ఎన్నికలు ముగిసే వరకు పోలీస్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుందని , సరైన రీతిలో బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నేరస్తులతో పాటు, ఎన్నిక సమయంలో నేరాలకు పాల్పడేవారు, పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులను బైండోవర్ చేయాలని, ఎన్నికలు జరిగే గ్రామాలకు పోలీస్ అధికారులు నిరంతరం సందర్శిస్తూ ఎన్నికలను సజావుగా కొనసాగేందుకుగా స్థానిక గ్రామస్తులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ప్రధానంగా ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుండంతో పక్క జిల్లాల నుండి బందోబస్తు విధులు నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది రావడం ఉండదని ప్రస్తుతం మనకు అందుబాటులో వున్న పోలీస్ సిబ్బందిని వినియోగించుకోని అధికారులు ఎన్నికల బందోబస్తు నిర్వహించుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని లైసెన్స్ కలిగిన అయుధ యజమానులు తమ తుపాకులను సమీప పోలీస్ స్టేషన్లో డిపాజిట్ చేసే విధంగా స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. అనంతరం పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, నేరాల నియంత్రణ కోసం తీసుకుంటున్న చర్యలు మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా జరిపారు. సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత, ఏ.ఎస్పీలు శుభం, చైతన్య, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్, బాలస్వామి, సురేశ్కుమార్, శ్రీనివాస్తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# కేటీఆర్ అహంకారం, బలుపుతో మాట్లాడుతున్నాడు

గోకుడుగాళ్లను, గికుడుగాళ్లను,
తాగుబోతులను వెంట వేసుకొని తిరుగుతున్నాడు

అయ్య పేరు, కుటుంబం పేరు చెప్పుకొని
నేను రాజకీయాలు చేయడం లేదు

36మంది ఎమ్మెల్యేలను చేర్చుకున్నప్పుడు నీతి,
విలువలు గుర్తుకు రాలేదా

కేసీఆర్ లేని రోజు బిఆర్ఎస్ ముక్కలు చెక్కలు అవుతుంది

కేటీఆర్ కు సిగ్గు ఉంటే కవిత ఆరోపణలకు సమాధానం చెప్పాలి

మాజీ ఉప ముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, నవంబర్ 27,మేజర్ న్యూస్(సూర్య):చెల్లె ఆరోపణలకు సమాధానం చెప్పలేని చవట దద్దమ్మ, సన్నాసి కేటీఆర్ అని మాజీ ఉపముఖ్య మంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. గురువారంస్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ పై ఎమ్మెల్యే కడియం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కేటీఆర్ సభ్యత సంస్కారం మరిచి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను కేటీఆర్ లాగా అయ్య పేరు చెప్పుకొని, కుటుంబం పేరు చెప్పుకొని రాజకీయాలు చేయడం లేదని తాను స్వంతంగా ఎదిగిన నాయకున్నని స్పష్టం చేశారు. కేసీఆర్ లేకపోతే కేటీఆర్ ఎక్కడ ఉండే వాడో అయన ఊహకే వదిలేస్తున్నాని అన్నాడు. కడియం శ్రీహరి 100శాతం దమ్మున్న నాయకుడని అన్నారు. నీతి, విలువల గురించి మాట్లాడే నైతిక అర్హత కేటీఆర్ కు లేదని తెలిపారు. 10ఏళ్లలో 36మంది ఎమ్మెల్యేలను చేర్చుకొని అందులో ఇద్దరికి మంత్రి పదవులు ఇచ్చినప్పుడు నీతి విలువలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. గికుడుగాళ్లను, గోకుడుగాళ్ళను, తాగుబోతులను వెంటేసుకొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. బలుపుతో, అహంకారంతో మాట్లాడితే ప్రజలు హర్షించరని అన్నారు. తెల్లారి లేస్తే ప్రెస్ మీట్లు పెట్టి ప్రతిపక్షాలపైన ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకున్నాడని విమర్శించారు. రాజకీయాలలో అందరూ లక్ష్యంతోనే పని చేస్తారని, కానీ మంచి నాయకునిగా ఎదగాలంటే అహంకారం, బలుపు తగ్గించుకొని సభ్యత సంస్కారం తో మాట్లాడాలని సూచించారు. కేటీఆర్ నాయకత్వంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. కేటీఆర్ నాయకత్వంపై నమ్మకం లేకనే కవిత బయటకు వెళ్లిందనని అన్నారు. కేటీఆర్ కు సిగ్గు ఉంటే కవిత ఆరోపణలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తన వద్ద ఆధారాలు ఉన్నాయి కాబట్టే కవిత ఆ విధంగా ఆరోపణలు చేస్తుందని తెలిపారు. ముందు నీ చెల్లికి సమాధానం చెప్పి కుటుంబాన్ని చక్కదిద్దుకోవాలని సలహా ఇచ్చారు. కేటీఆర్ నాయకత్వం నచ్చకనే హరీష్ రావు దూరంగా ఉంటున్నాడని అన్నారు. హరీష్ రావు కేసీఆర్ ఉన్నాడు కాబట్టే ఆగుతున్నాడని, కేసీఆర్ తర్వాత ఆయన దారి అయన చూసుకుంటాడని తెలిపారు. కేసీఆర్ ఉన్నంత వరకే బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఆ తర్వాత ముక్కలు చెక్కలు అవుతుందని జోస్యం చెప్పారు. కేటీఆర్ పై ఇప్పటికే 10కేసులు ఉన్నాయని, అయన ఎప్పుడైనా జైలుకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు విచ్చలవిడి రాజకీయం చేసి, స్కాములు చేసి కేటీఆర్ అడ్డగోలుగా దోచుకున్నాడని ఆరోపించారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ విధానం, సంకల్పమని తెలిపారు. బిసి రిజర్వేషన్లపై అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపితే కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బిఆర్ఎస్, బీజేపీలు రాష్ట్రంలో అసత్య ప్రచారాలు, కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కేటీఆర్ కేంద్రంపై ఒత్తిడి తేకుండా కేసులకు బయపడుతున్నాడని ఆరోపించారు. బీజేపీకి బిసిలపైన ప్రేమ ఉంటే వేంటనే బిసి రిజర్వేషన్లు అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు. ఆర్ కృష్ణయ్య బీజేపీ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది అనడం సరైంది కాదని తెలిపారు. కేంద్రం మాత్రమే చేయగలదని తెలిసి కూడా ధర్నాలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఏది ఏమైనా కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే అతనికే మంచిదని హితవు పలికారు.ఈ సమావేశంలో మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,జఫర్గఢ్ పీఏసీ ఎస్ ఛైర్మెన్ తీగల కరుణాకరరావు,మాజీ మార్కెట్ ఛైర్మెన్ అన్నం బ్రహ్మారెడ్డి,జిల్లా నాయకులు కత్తుల కట్టయ్య,కొలిపాక సతీష్,తెల్లాకుల రామకృష్ణ,పాశం సురేష్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కర్ణవేధన కార్యక్రమం కు హాజరైన మాజీ ఎమ్మెల్యే

చిన్నారులను ఆశీర్వదించిన - పుట్ట మధుకర్

స్థానిక ఎన్నికలపై మండల నాయకులతో చర్చ





పలిమెల నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామంలో సీనియర్ బిఆర్ఎస్ యూత్ నాయకులు మోతె రమేష్ శైలజ దంపతుల ముగ్గురు కూతుర్ల కర్ణవేధిక కార్యక్రమంకు గురువారం రోజున మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తో పాటు మండల నాయకులు హాజరయ్యారు. మండల టిఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికిన అనంతరం కర్ణవేదిక కార్యక్రమంలో భాగంగా వర్ధిని, వర్షిని, విజ్ఞశ్రీ లను ఆశీర్వదించచారు.కార్యక్రమం లో పాల్గొన్న బంధువులను, ప్రజలను అందరిని ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఒక్కసారిగా కర్ణావేదికా కార్యక్రమ ప్రాంగణమంతా నాయకులతో, కార్యకర్తలతో కిక్కిరిసి పోయింది కొద్ది సేపు నాయకులతో ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. నాయకులతో చర్చలో భాగంగా సర్పంచ్, వార్డ్ మెంబెర్ అభ్యర్థులను గురించడం జరిగింది స్థానిక ఎన్నికల్లో మెజారిటీ స్థానాలలో గెలిపించవలసిన బాధ్యత కార్యకర్తలదని అనడం తో కార్యకర్తలు ఉత్సాహంతో నినాదాలు చేసి అంగీకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జవ్వాజి తిరుపతి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు జక్కు రాకేష్, మండల యూత్ అధ్యక్షులు లంగారి రవీందర్, పంకెన గ్రామ శాఖ అధ్యక్షులు మోతె కిష్టయ్య, మహాదేవపూర్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పెండ్యాల మనోహర్, ఆన్కారి ప్రకాష్, శంకర్, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీని కలిసిన గౌడ సంఘం నేతలు

భూపాలపల్లి రూరల్, నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ ను గురువారం జిల్లా గౌడ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపి శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, కొండపాక సాంబయ్య గౌడ్, ముంజాల రవీందర్ గౌడ్, పానుగంటి శ్రీనివాస్ గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, బుర్ర లక్ష్మణ్ గౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బంది కి రెయిన్ కోట్లు పంపిణీ



ములుగు క్రైమ్, నవంబర్ 27: (మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ములుగు జిల్లా కేంద్రంలో పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో డిజిపి ఆఫీస్ నుంచి వచ్చిన రెయిన్ కోట్లు, టీ షర్ట్ లను జిల్లా సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు కాలం, సమయం తో సంబంధం లేకుండా 24 గంటలు విధి నిర్వహణలో ఉంటారని, అట్టివారికి కాలానుగుణంగా, రెయిన్ కోట్లు, స్వెట్టర్ లు, టీ షర్ట్ లు, ఇవ్వడం ద్వారా వారి విధులలో వారికి కొంత తోడ్పాటు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి శివం ఉపాధ్యాయ, ములుగు డి.ఎస్.పి రవీందర్, ఆర్ఐ అడ్మిన్ స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



కాటారం, నవంబర్ 27, మేజర్ సూర్య న్యూస్: మెదక్ జిల్లాలో ఈనెల 28, 30 తేదీలలో పటాన్ చెరువు లో జరగనున్న రాష్ట్రస్థాయి కోకో టోర్నమెంట్ పాల్గొనున్న ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల విద్యార్థులకు మైఫెయిర్ సర్వీస్ ఇంటిగ్రేటెడ్ ఫ్యాకల్టీ మేనేజ్మెంట్ సొల్యూషన్ సంస్థ నిర్వాహకులు గురువారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మడక సంతోష్ రెడ్డి, సందీప్ పటేల్, కుంభం మహేష్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల తో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెరుగుతుందని అన్నారు. రాష్ట్రస్థాయిలో జరిగే కోకోపోటీలలో గెలిచి కళాశాల పేరు నిలబెట్టాలని కోరారు. క్రీడలలో ఉన్న స్ఫూర్తిని వెలికి తీసే ఉద్దేశంతోనే క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో సంస్థ తరపున సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ పెన్సిల్ పాల్ వెంకటయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు మంతెన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్య ప్రతినిధి నవంబర్ 27 (మేజర్ న్యూస్): 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టి.ఎస్. గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొదటి విడత ఎన్నికలలో 48 సర్పంచ్, 420 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎంసిఎంసి, ఎంసిసి, ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, కానుకల పంపిణీ, ప్రచారం, అక్రమ నగదు రవాణా, ఇతర ప్రభావిత అంశాలపై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశాలు ఎవరి దృష్టిలోకైనా వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్ 18004257109లో ఫిర్యాదు చేయవచ్చని, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభం





హనుమకొండ, నవంబర్ 27 ,మేజర్ న్యూస్ సూర్య: గ్రామపంచాయతీ రెండో సాధారణ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మీడియా సెంటర్లో చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి వివరాలను డిఆర్డిఓ మేన శ్రీను, ఇన్చార్జి డిపిఆర్ఓ అయూబ్ అలీని అడిగి తెలుసున్నారు. మీడియా సెంటర్లో గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్, ఎన్నికల సంఘం నియమ నిబంధనలు, జిల్లాలో మండలాల వారీగా మూడు విడతల్లో జరగనున్న గ్రామపంచాయతీల ఎన్నికల షెడ్యూల్ వివరాలు, ఓటర్ల వివరాలు, పోలింగ్ కేంద్రాల వివరాలను అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో జాప్యం చేయవద్దు

**ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**



శాయంపేట, నవంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలులో జాప్యం చేయవద్దని అధికారులను, నిర్వాహకులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న ధాన్యాన్ని పరిశీలించి ఎన్ని క్వింటాలో దాన్యం ఉంటుందని అడిగి తెలుసు కున్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఎన్ని రోజులు అవుతుంది, ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేశారు, ఎంత ధాన్యాన్ని కాంటాలు వేశారు, ఎన్ని టోకెన్లు ఇచ్చారు, రోజుకు మిల్లులకు ఎంత ధాన్యం వెళ్తుంది, రైతుల వివరాలను ట్యాబ్ లో ఎందుకు నమోదు చేయడం లేదని అధికారులను, నిర్వాహకులను కలెక్టర్ అడిగారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతుల కోసం టెంట్, తాగునీరు సదుపాయాలు కల్పించాలి కదా ఎందుకు కలిపించలేదని నిర్వాహకులను కలెక్టర్ ప్రశ్నించారు. ఆరు రోజుల నుండి ట్యాబ్ పనిచేయకపోతే ఎందుకు బాగు చేయించలేదని కలెక్టర్ అడిగారు. రైతులకు డబ్బులు ఖాతాలో పడాలంటే ట్యాబ్ ఎంట్రీ చేయాలి. ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇన్ని రోజుల నుండి ట్యాబ్ ఎంట్రీ చేయకపోతే రైతులు ఎందుకు అడగడం లేదని అక్కడే ఉన్న పలువురు రైతులను కలెక్టర్ అడిగారు. అక్కడే ఉన్న రైతుల వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు, ట్యాబ్ ఎంట్రీ చేయడంలో జరిగిన నిర్లక్ష్యంపై ఏపీఎం, కొనుగోలు కేంద్రం ఇన్చార్జికి షోకాజ్ నోటీస్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రైతుల వివరాలను నమోదు చేసే ట్యాబ్ ను వెంటనే బాగు చేయించుకోవాలని సూచించారు. ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను వెంటనే ఎంట్రీ చేయాలని పేర్కొన్నారు. దాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరిగే విధంగా ఎంపీడీవో, ఏపీఎం లు కొనుగోలు చేసిన వద్ద ఉండి పర్యవేక్షించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద టెంటు, తాగునీరు సౌకర్యాలు కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలులో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ ప్రవీన్ కుమార్, ఎంపీడీవో ఫణి చంద్ర, ఏపీఎం వేణు, తదితరులతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.





## మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

### సర్పంచులకు 45 నామినేషన్లు, వార్డులకు 35 నామినేషన్లు

### వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి నవంబర్ 27 మేజర్ న్యూస్: మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు 4 మండలాల్లోని గణపురం, కొత్తపల్లిగోరి, రేగొండ, మొగుళ్లపల్లి మండలాల్లోని 82 గ్రామ పంచాయతిలకు 45, 712 వార్డులకు 35 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు.మొదటి విడతలో 4 మండలాల్లోని 82 గ్రామ పంచాయతీల పరిధిలోని 712 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణను ఈ నెల 27 ఉదయం 10.30 గంటల నుండి 29వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సమయం ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ నిర్ణీత సమయంలో నామినేషన్లు దాఖలు చేసేందుకు అన్ని రిటర్నింగ్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రక్రియ పర్యవేక్షణకు నోడల్ అధికారులు, ఎస్ఎస్ టి, ఎఫ్ఎస్టీ, ఎంసిసి టీములు పటిష్ట పర్యవేక్షణ చేయాలని, ఎన్నికలు నిర్వహణలో ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదులు కు 24 గంటలు పని చేసే విధంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము 9030632608 నంబర్ కు కాల్ చేయాలని ఆయన తెలిపారు.

# నామినేషన్ ప్రక్రియ సజావుగా జరగాలి

### ఎన్నికల సంఘం నియమాలను పక్కాగా పాటించాలి

### జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 27 ,మేజర్ న్యూస్ సూర్య: మొదటి విడత లో భాగం గా చిల్పూర్, స్టేషన్ ఘనపూర్, రఘునాథ్ పల్లి, జాఫరఘడ్, లింగాల గణపురం మండలాల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు గురువారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందిమొదటి విడతగా 5 మండలాల్లో పంచాయతీ ఎలక్షన్లు జరగనున్న నేపథ్యంలో గురు వారం జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు నామినేషన్ స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నోటిఫికేషన్ ప్రక్రియ లో భాగం గా నోటిస్ ప్రదర్శించిన విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు నామినేషన్ స్వీకరణ సమయం లో ఆర్వో, ఏ ఆర్వో ఏమేమి చెక్ చేయాలో క్షుణ్ణంగా కలెక్టర్ వివరించారు అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా



పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమం లో ఘనపూర్ ఆర్డీ ఓ వెంకన్న, ఎంపీడీఓ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభం

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 27 ,మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను,మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ను, సహాయక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి జనరల్





అబ్జర్వర్ నిఖిల ప్రారంభించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మీడియా సెంటర్ ను, సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అబ్జర్వర్ కి తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందిస్తుంటారని,రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు కార్యక్రమంలో డి. పి. ఆర్ ఓ పల్లవి, ఈడీఏం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.






# మీడియా సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్




వరంగల్, నవంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని వరంగల్ జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో ని డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, పిడి హౌసింగ్ గణపతి, ఆదనవు పీఆర్ ఓ ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రామ పాలన అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా జితేందర్



భూపాలపల్లి టౌన్ నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య:జిల్లా గ్రామ పాలన అధికారుల సంఘం అధ్యక్షులుగా బందెల జితేందర్ గురువారం ఎన్నికయ్యారు. అసోసియేట్ అధ్యక్షులుగా కె.అమరేందర్ రెడ్డి,మహిళా అధ్యక్షులుగా స్వర్ణలత ఉపాధ్యక్షులుగా జాడి సదువలి, ఏ పైడి, ప్రధాన కార్యదర్శిగా ఈ కృష్ణమూర్తి ప్రచార కార్యదర్శి, సాంస్కృతిక కార్యదర్శులను కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ తోటి ఉద్యోగులు తనపై పెట్టిన బాధ్యతను,తమ ఎన్నికకు సహకరించిన సహోద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు,ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. కాగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి తహశీల్దార్ శ్రీనివాస్,డిప్యూటీ తహసీల్దార్ అంజలి రెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామస్వామి,రాజు,రజిత,కరుణాకర్,రవీందర్ లు అభినందించారు.

# నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

పర్వతగిరి (నవంబర్ 27 )సూర్య న్యూస్: గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా అంకితభావంతో పని చేయాలని ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయ దేవి అధికారులకు సూచించారు.గురువారం సాధారణ పరిశీలకులు,బాల మాయ దేవి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వ్యయ పరిశీలకులు సునాయన చౌహాన్ లతో కలసి నామినేషన్ల కు సంబంధించిన కేంద్రాలను పరిశీలించారు. పర్వతగిరి మండలం లోని అన్నారం షరీఫ్,పెద్ద తండ, దూప తండ, రావూర్, మోత్యతండ గ్రామపంచాతీలకు సంబంధించిన నామినేషన్ల కేంద్రాలను పరిశీలించారు. రిటర్నింగ్ అధికారుల ట్రైనింగ్, నిర్వహణ విధివిధానాలను అడిగి తెలుసుకున్నారు. క్లస్టర్ల వారిగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంప్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ....గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలోఏలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు





తెలియజేయాలని ఆమె సూచించారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా సహకరించాలని తెలిపారు. వ్యయ పరిశీలకులు సునాయన చౌహాన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు వ్యయం వివరాలు సమర్పించని ఎడల గెలుపు రద్దు అవుతుందనే విషయాన్ని కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థలకు వ్యయాలకు సంబంధించి ప్రత్యేక బ్యాంకు ఖాత ఉండాలని సూచించారు. సర్పంచ్, వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు పెట్టాలనే విషయము అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జడ్పీ సీఈవో ఇంచార్జ్ డిఆర్డిఓ రాంరెడ్డి, డిపిఓ కల్పన, ఆర్డీవో సుమ , జిఎం ఇండస్ట్రియల్ అధికారి నరసింహమూర్తి తో పాటు సంబంధిత తాసిల్దార్ వెంకటస్వామి ఎంపీవో శంకర్ రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు

---

### గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు

## స్వెటర్స్ పంపిణీ చేయాలి

### తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్



కాటారం, నవంబర్ 27, మేజర్ సూర్య న్యూస్ : గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వెటర్స్ పంపిణీ చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు.కాటారం మండల కేంద్రంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలం రాజేందర్ మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను గత రెండు రోజులుగా సందర్శిస్తున్నట్లు తెలిపారు. చలి తీవ్రత పెరుగుతున్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు స్వెటర్స్ పంపిణీ చేయలేదన్నారు, గత ప్రభుత్వం ప్రతి సంవత్సరం స్వెటర్లు పంపిణీ చేసేదని ఈ ప్రభుత్వం కూడా వెంటనే పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. కొన్ని పాఠశాలలలో టాయిలెట్స్ డోర్లు ఊడిపోయి వాటర్ సౌకర్యం లేక నిరుపయోగంగా మారాయని అన్నారు, మినరల్ వాటర్ ప్లాంట్స్, సోలార్ వాటర్ హీటర్స్ ఫ్యాన్స్ ఎలక్ట్రిసిటీ చెడిపోయి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. మెస్ చార్జీల బిలల్స్ సంవత్సర కాలంగా పెండింగ్ ఉండడం వల్ల ప్రిన్సిపాల్, వార్డెన్లు కూరగాయలు కిరాణా సామాను వద్ద ఖాతాలు పెట్టి అప్పులు చేయాల్సిన దుస్థితినెలకొందని, ఈ సమస్యలను వెంటనే పరిష్కారం చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులను సైతం కదిలించి ఆందోళన పోరాటాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు మేకల రాజు, అసోదుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రతి డివిజన్ లో జేసిబి ల, సక్కింగ్ మిషన్

# వినియోగానికి షెడ్యూలు రూపొందించండి



### నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ తో కలిసి వెహికల్ షెడ్ లో క్షేత్ర స్థాయి లో పరిశీలన

హనుమకొండ టౌన్ నవంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: నగరం లోని 66 డివిజన్ లలో జేసిబి ల, సక్కింగ్ మిషన్ల వినియోగానికి షెడ్యూలు రూపొందించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం బాల సముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ ను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్ధవంతం గా చేపట్టుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ లో భాగం గా బల్దియా పరిధి లో రెండు సర్కిల్ ల వారిగా 6 జె సి బి వాహనాలు అందుబాటు లో ఉంచి కనీసం ప్రతి 15 రోజులకు ఒకసారి ఒక డివిజన్ లో ప్రత్యేకంగా వినియోగానికి చర్యలు చేపట్టాలని తద్వారా కార్పొరేటర్ లు వారి డివిజన్ లలో శానిటేషన్ పనుల నిర్వహణకు అందుబాటు లో ఉండేలా చూడాలని తెలిపారు. కార్పొరేటర్ లకు ఇట్టి సమాచారాన్ని అందజేయాలని అన్నారు. సక్షన్ వాహనానికి షెడ్యూలు రూపొందించి నీరు నిలిచివుండే ప్రాంతాల్లో ఈ యంత్రం ద్వారా తొలగింపు చేపట్టేలా చూడాలని ఇట్టి వాహన కదలికలు జిపిఎస్ కి అనుసంధించాలని అన్నారు. డంప్ యార్డ్, ట్రాన్స్ఫర్ స్టేషన్ లలో పంక్చర్ యూనిట్ ఏర్పాటు చేయాలని అన్నారు. చెత్త తరలింపు వాహనాలు ఎక్కడైనా ఆకస్మాత్తుగా బ్రేక్ డౌన్ ఐతే వాటికి మరమత్తులు చేపట్టడానికి ఒక మొబైల్ వాహనాన్ని ఏర్పాటు చేసి అత్యవసరం గా మరమ్మత్తులు అందించేలా చూడాలని ఆదేశించారు. కొన్ని స్వచ్ఛ ఆటో లకు మైక్ సెట్ లు లేవని వెంటనే ఏర్పాటు చేసి తడి పొడి చెత్తను వేరుగా అందించేలా అవగాహన కలిగించాలని అన్నారు. మరమత్తులకు గురి అయిన స్వచ్ఛ ఆటో లకు వెంటనే మరమ్మత్తులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని మేయర్ తెలిపారు. పారిశుద్ధ్య పనులకు ఆటంకం కలుగకుండా తాత్కాలికం గా అట్టి ఆటోల స్థానం లో ట్రాక్టర్ లను ఏర్పాటు చేసి చెత్త తరలింపు చేపట్టాలని మేయర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ లు మహేందర్, రవికుమార్, మాధవి లత, డి ఈ లు రాజ్ కుమార్, రాగి శ్రీకాంత్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను, ఏ ఈ లు ఫణి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య బద్ధం గా ఎన్నికలు జరగాలి

## ప్రతీ అంశం మీద అవగాహన కల్పించాలి

## ఎన్నికల జనరల్ అబ్జర్వర్ నిఖిల

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, నవంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య; గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు నిఖిల నోడల్ అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబందించి జిల్లా కి జనరల్ అబ్జర్వర్ గా నిఖిల నియామకం అయిన నేపథ్యంలో గురువారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నోడల్ అధికార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, ప్రజాస్వామ్య బద్ధం గా ఎన్నికలు జరిగే విధంగా నోడల్ అధికారులు పని చేయాలన్నారు.ముందుగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ఞ జిల్లా లో 3 విడత లుగా జరగనున్న ఎన్నికల ఏర్పాట్ల గురించి సవివరంగా అబ్జార్వర్ కి వివరించి ఎన్నికల నిర్వహణ కి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారుఆ తరవాత నోడల్ అధికారులుగా నియమితులైన అధికారులు వారికి కేటాయించి న బాధ్యతలను, వారి కార్యాచరణ ను అబ్జర్వర్ కి తెలిపారు.అనంతరం అబ్జర్వర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబందించిన ప్రతి అంశం మీద అధికారులు శిక్షణ తీసుకోని పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రశాంత వాతావరణం లో పారదర్శకం గా



ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు. అనంతరం లింగాల ఘనపూర్ గ్రామ పంచాయతీ ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో సందర్శించి నామినేషన్ ప్రక్రియ ను పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆమె సూచించారు. నామినేషన్ల ఫారాలను జాగ్రత్త గా ఒకటికి రెండు సార్లు అధికారులు సరిచూడాలన్నారు.కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ మాధురి షా, వ్యయ పరిశీలకులు జయశ్రీ, డి ఆర్డీ వో వసంత, డీపీవో నవీన్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసిన ఎన్నికల సాధారణ,వ్యయ పరిశీలకులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 27,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ,వ్యయ పరిశీలకులు మధుకర్ బాబు,జి.శ్రీనివాస్, గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె.అనిల్ కుమార్, నోడల్ అధికారులు జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, అబ్జర్వర్ కు పూల మొక్క అందజేశారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు పనిచేయాలి

## ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు

## బాల మాయ దేవి



రాయపర్తి నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా సాగేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలని ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ శ్రీమతి బాల మాయాదేవి అధికారులకు సూచించారు గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యం లో గురువారం మండలంలోని రాయపర్తి జతురం తండా రామన్నగూడెం గణేష్ కుంట తండా మహబూబ్నగర్ గ్రామాలలో గ్రామ పంచాయతీలకు సంబంధించిన నామినేషన్ల కేంద్రాలను వరంగల్ కలెక్టర్ సత్య శారద వ్యయ పరిశీలకులు సునాయాస చౌహన్ లతో కలిసి ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అభ్యర్థుల ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు అభ్యర్థుల వ్యయం వివరాలు సమర్పించని యెడల గెలుపు రద్దు అవుతుందనే విషయాన్ని కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియజేయాలని తెలిపారు గ్రామపంచాయతీలలో పోటీ చేసే అభ్యర్థులకు ఖర్చులకు సంబంధించి ప్రత్యేక బ్యాంకు ఖాతా ఉండాలని సూచించారు సర్పంచ్ వార్డు నెంబర్లు నిబంధనలకు అనుగుణంగా ఖర్చు పెట్టాలని విషయము అభ్యర్థులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో వారి వెంట అదనము కలెక్టర్ సంధ్యారాణి జెడ్పీ సీఈఓ ఇన్చార్జి డిఆర్డిఏ పిడి రాంరెడ్డి డిపిఓ కల్పన ఆర్డీవో సుమ జీఎం ఇండస్ట్రియల్ అధికారి నరసింహమూర్తి తో పాటు మండల అధికారులు తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ రిటర్నింగ్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మండలంలో ఏకగ్రీవమైన గ్రామపంచాయతీ



తరిగొప్పుల నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర పంచాయతీ ఎన్నికల వేళల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి తాజాగా తరిగొప్పుల మండలంలోనీ మాన్సింగ్ తండాలో ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా సర్పంచ్ ఎన్నికలు పూర్తయ్యాయి ఇలాంటి పోటీ లేకుండానే సర్పంచ్ ఎన్నికలతో పాటు వార్డు సభ్యుల ఎన్నిక కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు దీంతో మాన్సింగ్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కత్తుల కొమురయ్య యాదవ్ ఒకటవ వార్డు మెంబర్ గా లాకావత్ దసరు రెండవ వార్డ్ సభ్యునిగా భానోత్ వెంకటి మూడోతు వార్డు సభ్యునిగా లకావత్ గేమా నాలుగవ వార్డు సభ్యునిగా లాకావత రవి ఐదో వార్డ్ మెంబర్ గా నునావత్ శ్రీకాంత్ ఆరో వార్డు మెంబర్ గా భూక్య శ్రీనివాసులు గ్రామ ప్రజలు ఎలాంటి ఆంక్షలు లేకుండా ఎన్నుకున్నారు దీంతో గ్రామం మొత్తం పండగ వాతావరణంతో సంబరాలు మిన్నంటాయి ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు సురేష్ సంపత్ రాజు గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరుపుకున్నారు.

# మండల వ్యాప్తంగా ప్రారంభమైన పంచాయితీ నామినేషన్ల ప్రక్రియ

## మొదటిరోజు సర్పంచ్ లకు

## ఆరు వార్డు మెంబర్లకు రెండు నామినేషన్ల స్వీకరణ



గణపురం రూరల్, నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత జరగనున్న ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ గణపురం మండలంలో గురువారం ప్రారంభమైంది. మొదటిరోజు మండల వ్యాప్తంగా ఆరు సర్పంచులకు 2 వార్డు సభ్యులకు నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు స్వీకరించారు. గణపురం బొల్లం





అరుణ, ధర్మరావుపేట గ్రామంలో ఆకుల సుభాష్ , గొల్లపల్లిలో ఉడిగె అరుణ్ కుమార్, మైలారంలో ఒకటి వెంకటేశ్వర పల్లి లో రెండు నామినేషన్ దాఖలు చేయగా వార్డులకు రెండు నామానికి విషయంలో దాఖలయ్యాయని ఎంపీడీవో భాస్కర్ తెలిపారు.

# నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి



## ఎల్కతుర్తి, దామెర, గోపాల్ పూర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





భీమదేవరపల్లి , నవంబర్ 27 ,మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల కు సంబంధించి పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ ల స్వీకరణ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలైన ఎల్కతుర్తి, దామెర, గోపాల్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో క్లస్టర్ల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఎల్కతుర్తి గ్రామపంచాయతీ కార్యాలయం నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద ఎల్కతుర్తి, బావుపేట, ఆరెపల్లి గ్రామాలు, దామెర గ్రామపంచాయతీ కార్యాలయం క్లస్టర్ నామినేషనన్ల స్వీకరణ కేంద్రం వద్ద దామెర, చింతలపల్లి, ఇందిరా నగర్ గ్రామాలు, గోపాల్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం నామినేషన్ స్వీకరణ కేంద్రం వద్ద గోపాల్ పూర్, కోతుల నడుమ, శాంతి నగర్, వల్బాపూర్ గ్రామాల సర్పంచ్, వార్డు స్థానాలకు అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద ఎలక్షన్ నోటీస్, ఓటర్ల జాబితా, హెల్ప్ డెస్కను కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను అధికారులు జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నియమ నిబంధనలను తప్పని సరిగా పాటించాలన్నారు. అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు.మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, వార్డు స్థానాలకు ఈ నెల 27,28, 29 తేదీల్లో నామినేషన్లను స్వీకరిస్తారు. ఈనెల 29న నామినేషన్ల దాఖలుకు ఆఖరి గడువు. 30వ తేదీన నామినేషన్ల స్క్రూట్ని, డిసెంబర్ మూడో తేదీన నామినేషన్ల ఉపసంహరణ, ఇదే రోజు పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా, డిసెంబర్ 11న ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికలు, డిసెంబర్ 11 తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు, సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికైన అభ్యర్థుల ప్రకటన ఉంటుందని తెలిపారు. అనంతరం గోపాల్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మీడియాతో కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో మొదటి విడతలో నేడు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో 210 గ్రామపంచాయతీలు, 1986 వార్డు స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. మొదటి విడత మండలాల్లో క్లస్టర్ల వారిగా నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి విడత ఎన్నికలు జరగనున్న భీమదేవరపల్లి ఎల్కతుర్తి కమలాపూర్ మండలాల్లో 24 క్లస్టర్లు ఉన్నాయన్నారు. జిల్లాలో మొత్తం 74 క్లస్టర్లు ఉన్నట్లు చెప్పారు. క్లస్టర్ల వారీగా నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎఫ్ ఎస్ టి బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి విడతలో ఎన్నికలు జరుగుతున్న భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో స్టాటిక్ సర్వేలెన్సు టీమ్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో ఎలాంటి రాజకీయ పార్టీల హోర్డింగ్ లు, బ్యానర్లు, గోడ ప్రతులు, రాతలు ఉండకూడదని, ప్రైవేట్ స్థలాల్లో ప్రభుత్వ అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు ఉండవని అన్నారు. ఎన్నికల రోజునే వార్డు మెంబర్, సర్పంచుల ఓట్ల కౌంటింగ్ ఉంటుందని, కౌంటింగ్ తదుపరి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఉప సర్పంచ్ ఎన్నిక తర్వాతి రోజు ఉంటుందన్నారు. 210 గ్రామపంచాయతీలలో 52 గ్రామ పంచాయతీలను సమస్యాత్మక జాబితాలో ఉన్నాయని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు అదనంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మైక్రో అబ్జర్వర్లను కూడా నియమించినట్లు తెలిపారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల కోడ్ ను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించాలి

### ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయ దేవి



వరంగల్, నవంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాల్సిన అవసరం ఉందని గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయ దేవి తెలిపారు.గురువారం కలెక్టరేట్లో బాల మాయ దేవి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్, వ్యయ పరిశీలకులు సునాయన చౌహాన్ లతో కలసి ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్లు, భద్రతా చర్యలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు బాల మాయ దేవి మాట్లాడుతూ నోడల్ అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించుకొని పనిచేయాలని, ఎన్నికలు ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు అందరు తమ ఓటు హక్కును ఉపయోగించుకొనే విధంగా వారికి అవసరమైన చర్యలను తీసుకోవాలని సూచించారు. నిబంధనల మేరకు అభ్యర్థుల ప్రతి పైసా లెక్కించాలని అన్నారు. అధికారులందరూ చాలా జాగ్రత్తగా అప్రమత్తతతో పనిచేయాలని సూచించారు. అధికారులు ఇన్ఫర్మేషన్ వ్యవస్థను రూపొందించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా కట్టుదిట్టమైన వ్యవస్థ అమలు చేస్తూ ప్రత్యేకంగా ఎఫ్ఎస్టీ , ఎస్ఎస్టీ బృందాలు నిరంతరం నిఘా ఉంచాలన్నారు. ఓటర్లను ఆకర్షించే డబ్బు, మద్యం, బహుమతులు, ఇతర వస్తువుల పంపిణీపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయలన్నారు ఎన్నికలు స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా జరుగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతీ ప్రక్రియ కూడా నిబంధనల ప్రకారం, బాధ్యతాయుతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు బాల మాయ దేవి , వ్యయ పరిశీలకులు సునాయన చౌహాన్ లకు జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాలో మూడు దశల్లో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్ల పూర్తి వివరాలు అందించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, బ్యాలట్ బాక్సు, రవాణా, జోన్లు, రూట్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు, ప్రహరీ, సిబ్బంది వంటి అన్ని అంశాల్లో పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికలు పూర్తిస్థాయి పారదర్శకతతో జరగేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. డిసిపి అంకిత్ కుమార్ జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి తీసుకుంటున్న చర్యలు, సమస్యాత్మక ప్రాంతాల్లో చేపడుతున్న చర్యలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, గురించి వివరించారు. సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, జిల్లా నోడల్ అధికారులు, ఆర్డీఓ లు, తదితరులు పాల్గొన్నారు.






## టీ పోల్ మొబైల్ యాప్ ను ప్రతి ఓటరు డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, నవంబర్ 27 ,మేజర్ న్యూస్ సూర్య: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు సౌకర్యవంతంగా ఎన్నికల సమాచారాన్ని అందించేందుకు రూపొందించిన టీ పోల్ మొబైల్ యాప్ గూగుల్ ప్లే స్టోర్ లో అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు.యాప్ ద్వారా ఓటర్లు పోలింగ్ కేంద్ర వివరాలు, ఓటర్ స్లిప్పు నమోదు సమాచారం సులభంగా తెలుసుకోగలుగుతారని పేర్కొన్నారు. ప్రతి ఓటరు ఈ యాప్ను డౌన్లోడ్ చేసుకొని వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో ఓటరు అవగాహన మరియు ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలలో తమ ఓటు హక్కు వినియాగించు కోవాలని అన్నారు. యాప్ను విస్తృతంగా ప్రచారం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ఈ యాప్ను డౌన్లోడ్ చేసుకొని ఉపయోగించుకుని ఓటింగ్లో ప్రక్రియలో పాల్గొనాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నూతన డిసిసి అధ్యక్షుని సన్మానించిన వేమునూరి ప్రభాకర్ రెడ్డి



కాటారం, నవంబర్ 27, మేజర్ సూర్య న్యూస్: భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా బట్టు కర్ణాకర్ నియమితులయ్యారు. కాగా వారిని గురువారం కాటారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా బట్టు కర్ణాకర్ ను కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి విభాగం నుంచి డిసిసి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం గర్వకారమాని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని కొనియాడారు. ప్రభాకర్ రెడ్డి వెంట జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వంశి వర్ధన్ రావు, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ రఘురాం నాయక్, తాళ్ల లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



గీసుగొండ నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య)ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు విని యోగించుకోవాలని ఏఈఓ శివలీల తెలిపారు.గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని కోరారు.ఏ గ్రేడ్ రకం రూ.2389,సాధారణ రకం రూ.2369 ఉందని అన్నారు.రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు.కార్యక్రమంలో సెక్రటరీ కోల ప్రదీప్,రైతులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్లో చేరిక



కొత్తపల్లిగోరి(రేగొండ), నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని జగ్గయ్యపేట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకటనలోని వివరాల ప్రకారం.. కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అమ్ముల రాజయ్యతో పాటు



బోయిని సదయ్య, అమ్ముల సంపత్, పెద్దబోయిన రవి, ఎండీ అజ్జి, బండి సాంబయ్య, నన్నవేము కొమురయ్య, బైకాని అయిలు కొమురు తదితరులు గురువారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొంతకాలం కాంగ్రెస్లో ఉన్నప్పటికీ, పార్టీ విధివిధానాలు నచ్చక తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. భూపాలపల్లి అభివృద్ధికి పాటు పడ్డ గండ్ర దంపతుల నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, రానున్న సర్పంచ్ ఎన్నికలు సహా ఇతర ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లిగోరి మండల అధ్యక్షుడు హమీద్, గ్రామ శాఖ అధ్యక్షుడు రఘుశాల తిరుపతి, బోయిని తిరుపతి, లక్ష్మికాంతం, ఎండీ అహ్మద్, నవీన్, లింగా రావు, అశోక్, యాట అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## పసర మేజర్ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ అభ్యర్థిగా అరుణ రామచందర్



గోవిందరావుపేట, నవంబర్ 26 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలో మేజర్ గ్రామపంచాయతీలలో ఒకటైన పసర గ్రామపంచాయతీ బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా లావుడియా అరుణ రామ్ చందర్ ను ఆ పార్టీ నేతలు బలపరిచారు. గురువారం మండలంలోని పసర గ్రామంలో బిఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు ప్రత్యేకంగా సమావేశమై పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ అయిన లకవత్ రామ్ చందర్ సతీమణి అరుణను ఎంపిక చేసామని తెలిపారు గతంలో ఎంపీటీసీగా పనిచేసిన రామచందర్ ప్రజల మనలను పొందాడని, ప్రజాపక్ష నాయకునిగా ప్రజలకు చేసిన సేవలు దృష్టిలో పెట్టుకొని బలపరిచామని తెలిపారు. కాగా ఈ సందర్భంగా నరసింహ నాయక్ కృతజ్ఞతలు తెలపడంతో పాటు ప్రజలకు సేవ చేసే అవకాశం మరోసారి కలిగించాలని ఈ సందర్భంగా వేడుకున్నారు.



# భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు 50 లక్షలు చెల్లించాలి

### దేవాదాయ శాఖలో పర్మినెంట్ ఉద్యోగాలు కల్పించాలి

### తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణల లక్ష్మయ్య డిమాండ్

తాడ్వాయి నవంబర్ 27మేజర్ న్యూస్ సూర్య : మేడారంలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు 50 లక్షల రూపాయలు దేవాలయంలో పర్మినెంట్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ రమణల లక్ష్మయ్య డిమాండ్ చేశారు.గురువారం ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ అత్యవసర సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మేడారం జాతర అభివృద్ధి జరుగుతున్న తరుణంలో స్థానికంగా ఉన్నటువంటి మేడారం, ఊరట్టం, కన్నెపల్లి, నార్లపురం, కల్వపల్లి, బయ్యక్కపేట గ్రామపంచాయతీ పరిధిలో రైతుల, నిరుద్యోగ, యువతి యువకులతో వారు తమ ఆవేదనను పంచుకుంటూ రెండవ పంట వేసుకొనే అవకాశం లేనందున ఒక ఎకరానికి 50వేల రూపాయలు, మేడారం గ్రామంలో గుడి పరిసర ప్రాంతాలలో రోడ్ల విస్తరణలో భూములు కోల్పోయిన రైతులకి ఒక ఎకరాకు 50 లక్షల రూపాయలు నష్టపోతున్న ఆదివాసి ప్రజలకు, నిరుద్యోగులకు దేవస్థానంలో పర్మినెంట్ ఉద్యోగాలు ఇప్పించి, స్థానికులు ఉద్యోగంలో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో తీసుకురావాలని మేడారం ఐదవ షెడ్యూల్ భూభాగమైన గ్రామస్తులకు ఎలాంటి సమాచారం లేకుండా రోడ్లు నిర్మాణం చేస్తున్నారని రైతుల ఆవేదన దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం భూమికి భూమి ఆదివాసి ప్రజలకు చూపించాలి. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాతర అభివృద్ధితో ఆదివాసీలను



నిర్వాసితులను చేయ్యొద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఆదివాసి ఇలవేల్పుల జాతరలు అభివృద్ధి జరగాలంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి తెగల ఉత్సవ రాష్ట్ర చైర్మన్ నామినేట్ పదవిని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కబ్బాక శ్రావణ్ కుమార్, తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టం కన్నయ్య, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి, చింత కృష్ణ, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు చందా మహేష్, ప్రధాన కార్యదర్శులు కాపుల సమ్మయ్య, సిద్దబోయిన సర్వేశ్, వట్టం సురేష్,కూచింటి చిరంజీవి, సిద్దబోయిన సురేందర్ సమ్మక్క ప్రధాన పూజారి,చందా నవీన్ తుడుందెబ్బ మండల అధ్యక్షులు, ఆలం అర్జున్,కొక్కెర పూర్ణ,వట్టం రమేష్,మల్లెల మనోహర్ డీఎస్పీ ములుగు జిల్లా ఇంచార్చ్,అల్లెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సాయిబాబా దేవాలయం వార్షికోత్సవం

### పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర



గణపురం రూరల్, నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత సాయిబాబా దేవాలయ 16వ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రత్యేక పూజలు పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు వినయ్ భక్తులకు ఆశీర్వచనాలు



తీర్థప్రసాదాలు అందజేశారు. వార్షికోత్సవం సందర్భంగా కొండాపూర్ గ్రామానికి చెందిన శ్రీపతి శశిధర్ గౌడ్ వసుధ దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారణ భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ములుగు జిల్లా ఎస్పీని కలిసిన టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా నాయకులు



ములుగు క్రైమ్, నవంబర్ 27: (మెజర్ న్యూస్ సూర్య): టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడుపోలురాజు ఆధ్వర్యంలో నూతన ఎస్పీగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ పి సుధీర్ రామ్నాథ్ కేకన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగులకు ఎలాంటి సమస్య వచ్చినా అందుబాటులో ఉండి త్వరగా పరిష్కరించాలని, మహిళా ఉద్యోగులకు రక్షణగా నిలబడాలని కోరడం జరిగింది. ఎస్పీ స్పందిస్తూ ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య లాల్ నాయక్, ఉపాధ్యక్షులు టి ప్రదీప్, పిన్నా మహేందర్, జాయింట్ సెక్రటరీ పి. శ్రీవాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. చంద్ర శేఖర్, పబ్లిసిటీ సెక్రటరీ ఎం. పరంసింగ్ మొదలగువారు పాల్గొన్నారు.

## ఈనెల 28న సూర్యాపేట గీతన్నల రణభేరి

# విజయవంతం చేయాలి

### కెజికెఎస్ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల కృష్ణమూర్తి గౌడ్

భూపాలపల్లి రూరల్ నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 28న సూర్యాపేట గీతన్నల రణభేరి విజయవంతం చేయాలని కెజికెఎస్ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల కృష్ణమూర్తి గౌడ్ విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోపోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభల సందర్భంగా నవంబర్ 28న సూర్యాపేటలో భారీ ప్రదర్శన,బహిరంగ సభ నిర్వహిస్తున్నామని జిల్లా నలు మూలల నుండి గీత కార్మికులు వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. బహిరంగ సభ అనంతరం 29,30 తేదీల్లో జరిగే ప్రతినిధుల మహాసభలో రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. 1957లో రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘం.ఈ 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించామని సొసైటీలు, టిఎఫ్ టి లు, పెన్షన్, ఎక్స్గ్రేషియా





లాంటి కొన్ని హక్కులు సాధించుకున్నామని మరెన్నో సాధించుకోవాల్సి ఉందన్నారు .తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టింపు లేదని. కేంద్ర బిజెపి ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ఒక్క పథకం కూడా పెట్టలేదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అధికారులకు, మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్గ్రేషియా వెంటనే విడుదల చేయాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారుఈకార్యక్రమంలో, మూల సంపత్ గౌడ్,ఉమ్మ గాని తిరుపతి గౌడ్ రాజు గౌడ్ ,గుర్రం రాజబాబు గౌడ్ పోశాల తిరుపతి గౌడ్ మచ్చిక విజేందర్ గౌడ్ , మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో పిఎంశ్రీ నిధులు గోలుమాల్

### మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చెయ్యాలి ప్రజాసంఘాలు డిమాండ్



మల్హర్,నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం ఎడ్లపల్లి గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ ను గురువారం ప్రజాసంఘాలు సందర్శన చేశారు. అనంతరం మోడల్ స్కూల్ లో జరిగిన పీఎం శ్రీ నిధులు పై ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు. ఎడ్లపల్లి మోడల్ స్కూల్ డెవలప్మెంట్ కొరకు పిమ్ శ్రీ నిధులు 21 లక్షల రూపాయలు మంజూరు అయినాయని పాఠశాలలో ఏలాంటి అభివృద్ధి కార్యక్రమం చేపట్టకుండా తప్పుడు లెక్కలు చూపించారని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ 21 లక్షల రూపాయలు ప్రభుత్వ నిధులు స్వాహా చేయశాడని అంతేగాకుండా మోడల్ స్కూల్ లో నైట్ వాచ్ మెన్ డ్యూటీ చేయకుండా వాచ్మెన్ పేరు మీద వచ్చిన జీతాన్ని సైతం ప్రన్సిపాల్ తీసుకొని సొంతానికి వాడుకొంటున్నాడని, అలాగే మోడల్ స్కూల్ లో రెగ్యులర్ గా ఇద్దరు స్కావేంజర్లను నియమించాల్సి ఉండగా ఒక వర్కర్ నియమించి, ఇంకో వర్కర్ రికార్డు లో చూపించి ఒక వర్కర్ జీతం ప్రిన్సిపాల్ అమాంతం మింగుతున్నాడని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. వెంటనే సంబంధిత ఉన్నత అధికారులు ఎడ్లపల్లి మోడల్ స్కూల్ లో జరిగిన అవినీతి, అక్రమాలపై దృష్టి సారించి పాఠశాల నిధుల గోల్ మాల్ కు పాల్పడిన ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకోవాలనీ ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయని పక్షంలో ప్రజా సంఘాల నాయకులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ అసంఘటిత సంఘాల కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఐతు బాపు, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపుయాదవ్, తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, ఆదివాసీ మహిళా నాయకురాలు కాల్నేని రాజమణి, ఆదివాసి జిల్లా నాయకుడు గొట్టం ఎల్లన్న పాల్గొన్నారు.



## మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో మెరిసిన తాడిచెర్ల విద్యార్థులు

మల్హర్, నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన జడ్పీహెచ్ఎస్ తాడిచెర్ల లో మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీలను గురువారం నిర్వహించగా మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో తాడిచెర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. సీనియర్ విభాగంలో, లాస్య 10వ తరగతి.ఉపన్యాస పోటీల్లో ఎండి శైలాని 9వ తరగతి, జూనియర్ విభాగంలో, సాయి హర్షవర్ధన్ 7వ తరగతి, ఉపన్యాస పోటీల్లో సాయి శ్రేష్ఠ 6వ తరగతి. విజేతలుగా నిలిచారు. మండల స్థాయి పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను మరియు ఇతర పాఠశాలల నుండి ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి అభినందించారు. ఈ కార్యక్రమ నిర్వహణలో ఉపాధ్యాయులు జయ భాస్కర్, పూర్ణచందర్, శివరాణి, శర్మ, వాసవి, లలిత, ఉషారాణి, చంద్రప్రకాష్, ప్రకాష్ మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ ఎలక్యూషన్ పోటీలు




### విద్యార్థులకు ఇంగ్లీష్ నైపుణ్యం తప్పనిసరి

### ఎల్టా మండల కన్వీనర్ బొల్లం సతీష్

కాటారం, నవంబర్ 27, మేజర్ సూర్య న్యూస్: ప్రతి విద్యార్థికి ఇంగ్లీష్ భాష నైపుణ్యాలు తప్పనిసరి అయ్యాయని ఎల్టా మండల కన్వీనర్ బొల్లం సతీష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో తెలంగాణ ఇంగ్లీష్ టీచర్స్ అసోసియేషన్, రాష్ట్ర విద్య పరిశోధన మండలి, భారతి ఎయిర్టెల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒలంపియాడ్, ఎడ్యు టాక్ పోటీలు నిర్వహించారు.. ఈ పోటీలలో మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీలలో జిల్లా పరిషత్ పాఠశాలల నుండి ఒలంపియాడ్ లో, ఏ పావని 10తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం, ఉపన్యాసంలో పి లక్ష్మీ వర్ధన 10తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుందరాజ్ పేట్, కేజీబీవీ మోడల్ స్కూల్ విభాగంలో సహస్ర మోడల్ స్కూల్ గంగారం, ప్రియవర్ధిని కేజీబీవీ కాటారం నుండి జిల్లా స్థాయి పోటీలకు ఎన్నికయ్యారు.జూనియర్ విభాగంలో సహస్ర మోడల్ స్కూల్ గంగారం,ప్రియవర్ధిని కేజీబీవీ కాటారం నుండి జిల్లా స్థాయి పోటీలకు ఎన్నికయ్యారు.జూనియర్ పోటీలలో అనాష్ జెడ్పిహెచ్ఎస్ చింతకాని, పల్లవి జెడ్ పి హెచ్ ఎస్ కాటారం, సిరాజ్ మోడల్ స్కూల్ గంగారం, శరదీపిక కేజీబీవీ కాటారం, నుండి జిల్లా స్థాయి పోటీలకు ఎన్నికయ్యారు.ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజ బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో బొల్లం సతీష్ సుజాత రజిత ,స్వప్న, రమేష్ ,నరేష్ మరియు మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సోమలింగం అభినందించారు.

# మండల వ్యాప్తంగా ప్రారంభమైన పంచాయితీ నామినేషన్ల ప్రక్రియ

### మొదటిరోజు సర్పంచ్ లకు ఆరు వార్డు మెంబర్లకు రెండు నామినేషన్ల స్వీకరణ

గణపురం రూరల్, నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య: గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత జరగనున్న ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ గణపురం మండలంలో గురువారం ప్రారంభమైంది. మొదటిరోజు మండల వ్యాప్తంగా ఆరు సర్పంచులకు 2 వార్డు సభ్యులకు నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు స్వీకరించారు. గణపురం బొల్లం అరుణ, ధర్మరావుపేట గ్రామంలో ఆకుల సుభాష్ , గొల్లపల్లిలో ఉడిగె అరుణ్ కుమార్, మైలారంలో ఒకటి వెంకటేశ్వర పల్లి లో రెండు నామినేషన్ దాఖలు చేయగా వార్డులకు రెండు నామానికి విషయంలో దాఖలయ్యాయని ఎంపీడీవో భాస్కర్ తెలిపారు.









## డిసెంబర్ 7న మహా పడిపూజ

### మహా పడిపూజ కమిటీ ఎన్నిక

ములుగు టౌన్ నవంబర్ 27 (మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కేంద్రంలో డిసెంబర్ 7వ తేదీన రామాలయ ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్న అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమమును ములుగు అయ్యప్ప స్వాములు నిర్వహించనున్నారు ఈ కార్యక్రమానికి సంబంధించిన కమిటీని గురువారం రామాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కమిటీకిగౌరవ అధ్యక్షునిగా భాస్కర్ రెడ్డి, మధు స్వామి, శ్రీను స్వాములను, అధ్యక్షునిగా దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డిని, ప్రధాన కార్యదర్శిగా పొడాలహోం ప్రకాష్ స్వామిని, దొంత రెడ్డి వాసుదేవ రెడ్డి, రాకేష్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా విగ్నేశ్వర చారి, బోడ కుమార్ స్వామి, కోశాధికారిగా రుద్రోజు ఆనంద్ చారి స్వామి, మీడియా ఇన్చార్జిగా, నేతావత్ సుధాకర్, రంజిత్ లను నియమించడం జరిగిందనీ కమిటీ సభ్యులు తెలిపారు.

## మొదటిరోజు 16 సర్పంచ్,నామినేషన్లు

### నాలుగు వార్డు సభ్యుల దాఖలు

### మండల అభివృద్ధి అధికారి తేజ

తాడ్వాయి నవంబర్ 27మేజర్ న్యూస్ సూర్య : సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మొదటి దపా ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా తాడ్వాయి మండల కేంద్రంలో 18 గ్రామపంచాయతీలలో నామినేషన్ ప్రక్రియ కొనసాగింది. ఇందులో అన్ని గ్రామ పంచాయతీలకు 16సర్పంచు నామినేషన్లు,నాలుగు వార్డు సభ్యుల నామినేషన్లు దాఖలు అయినట్లు మండల అభివృద్ధి అధికారి తేజ తెలిపారు.

## బండారుపల్లి మోడల్ స్కూల్లో ఎనీమియా ముక్త భారత్

### ఆర్.బి.ఎస్.కె. వైద్య బృందంతో విద్యార్థులకు రక్తపరీక్షలు




ములుగురూరల్, నవంబర్ 27 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు మండలంలోని బండారుపల్లి పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్లో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులందరికీ కేంద్ర ప్రభుత్వ ఎనీమియా ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు రక్తపరీక్షలు నిర్వహించారు. ఆర్.బి.ఎస్.కె. వైద్య బృందంతో డా. మల్లిఖార్జున్, డా. శ్రీలత, డా. మధుప్రియ, ఏఎన్ఎం సుభాషిణి పర్యవేక్షణలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ శాతం పరిశీలించి నమోదు చేశారు. రక్తహీనత కలిగిన విద్యార్థులకు ఉచితంగా మందులు అందజేస్తామని, రోజువారీ ఆహారంలో ఆకు కూరలు, ప్రోటీన్లు, విటమిన్లు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సింగారం దేవికి మాట్లాడుతూ.. విద్యార్థులందరూ వైద్యులు సూచించినట్లుగా ఆరోగ్య నియమాలను కచ్చితంగా పాటించాలని,మంచి ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆర్.బి.ఎస్.కె. వైద్య బృందానికి ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలి: సీపీ





## గ్రామపంచాయితీ నామినేషన్లపై కీలక సూచనలు

భీమదేవరపల్లి, నవంబర్ 27(మేజర్ న్యూస్ సూర్య): గ్రామపంచాయితీ ఎన్నికల నామినేషన్ దశ ముమ్మరంగా కొనసాగుతున్న నేపథ్యంలో ఎల్కతుర్తి మండలంలోని కేశవాపూర్ క్లస్టర్ను గురువారం సీపీ సన్ ప్రీత్ సింగ్ సందర్శించారు. నామినేషన్ కేంద్రాల్లో శాంతిభద్రతల ఏర్పాట్లు, ప్రజా రద్దీపై అధికారులు చేపట్టిన చర్యలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాల వద్ద భద్రతా బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల నియమాలను కచ్చితంగా అమలు చేస్తూ, అభ్యర్థులు ఎలాంటి ఒత్తిడులు లేకుండా నామినేషన్లు దాఖలు చేసుకునే వాతావరణం సృష్టించాలన్నారు. ఏ విధమైన వివాదాలు, అశాంతి జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అదనపు బలగాలను వినియోగించాలన్నారు. అధికారులంతా పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తేనే ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగుతుందని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డీసీపీ కవిత, ఖాజీపేట్ ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి, సీఐ పులి రమేష్, ఎల్కతుర్తి ఎస్ఐ అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ సహా పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలన మనందరి బాధ్యత

## కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల లింగాల ఎంజేపీ బాలికల పాఠశాలలో వంద రోజుల ప్రచారం నిర్వహణ

రేగొండ, నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): బాల్యవివాహాల నిర్మూలన ఒక్క ప్రభుత్వాలకే కాదు, మనందరి సామూహిక బాధ్యత అని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రెన్ సహాయ ఎన్జీవో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ తిరుపతి శాస్త్రాల స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి ఆదేశాల మేరకు రేగొండ మండలంలోని లింగాల క్రాస్ మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో గురువారం నిర్వహించిన వంద రోజుల అవగాహన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు బాల్యవివాహాల






శాశ్వత నిర్మూలన కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ వంద రోజుల ప్రచారం ద్వారా ప్రతి గ్రామం, ప్రతి పాఠశాలలో స్పష్టమైన అవగాహన పెంచడమే మా ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాల నివారణ, బాలికల రక్షణ, బాల కార్మికుల నిర్మూలన, విద్యా ప్రాముఖ్యత, బాలల హక్కులు, మాదకద్రవ్యాల ముప్పు, సోషల్ మీడియా యువతపై చూపుతున్న ప్రభావం వంటి కీలక అంశాలను విద్యార్థులకు వివరించారు. సాంస్కృతిక శాఖ కళాకారుడు ఎర్రన్న బృందం ప్రదర్శించిన కళాజాత విద్యార్థులను అలరించడమే కాక, ఆలోచింపజేసిందని ఆయన చెప్పారు. అనంతరం విద్యార్థులతో బాల్యవివాహాలకు, మాదకద్రవ్యాలకు, బాల కార్మికత్వానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ, ఐసీడీఎస్ సూపర్వైజర్ సుజాత, చైల్ లైన్ కళావతి, డీహెచ్ఈడబ్ల్యూ మమత, సఖి కేంద్రం నుండి సరిత, సహాయ ఎన్జీవో సభ్యులు శ్రీలత, ప్రభులత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మర్యాదపూర్వకంగా ములుగు నూతన ఎస్పీ ని కలిసిన 5వ బెటాలియన్ కమాండెంట్ కె సుబ్రహ్మణ్యం

ములుగు క్రైమ్, నవంబర్ 27: (మేజర్ న్యూస్ సూర్య): ఈ సందర్భంగా జిల్లా పోలీసింగ్, శాంతి భద్రతల పరిరక్షణ, కమ్యూనిటీ పోలిసింగ్, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా చర్యలు, పోలీసు-ప్రజా సహకార కార్యక్రమాలు వంటి అంశాలపై ఇద్దరు అధికారులు సమగ్రంగా చర్చించారు. జిల్లా శాంతి భద్రతల మెరుగుదలకై రెండు విభాగాల మధ్య మరింత సమన్వయం, సమాచార పంచకం, సంయుక్త కార్యాచరణను బలోపేతం చేయడానికి పరస్పరం అంగీకారం వ్యక్తం చేశారు.జిల్లా అభివృద్ధి, ప్రజల భద్రత, శాంతి-శ్రేయస్సు కోసం పోలీసులు కట్టుబడి పనిచేయాలని ఎస్పీ సూచించారు

## ఎల్ట జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు



చిట్యాల, నవంబర్ 27 మేజర్ న్యూస్: ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్ట) ఆధ్వర్యంలో రఘుపతి మండల కన్వీనర్ నీలిమారెడ్డి పర్యవేక్షణలో మండల స్థాయిలో జరిగిన పోటీలలో జూకల్ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిగాని కృష్ణ తెలిపారు. చిట్యాల, చల్లగరిగె, జూకల్, నైన్ పాక, జడల్ పేట్, గోపాలపురం ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో జూకల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు కౌటం అభిలాష్, మామునూరి నిశాల్, ఎడ్యుక్వెస్ట్ పోటీల్లో ప్రతిభతో రాణించి జిల్లా స్థాయికి ఎంపికైనారని ప్రధానోపాధ్యాయులు చెప్పారు. మండల స్థాయిలో రాణించి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను గురువారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల కృషిని, గైడ్ ఉపాధ్యాయురాలు సాధు మమత కృషిని అభినందిస్తూ జిల్లా స్థాయి లోనూ రాణించాలని కోరారు.

## ప్రశంసా పత్రం అందుకున్న సిఐ డి.విశ్వేశ్వర్ కేసుల పరిష్కారంలో మొదటి స్థానం



గీసుగొండ నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): స్పెషల్ లోక్ అదాలత్ లో లక్ష్యంగా పెట్టిన కేసులను పరిష్కరించడంలో గీసుగొండ సీఐ డి.విశ్వేశ్వర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సీఐ విశ్వేశ్వర్ ను అభినందించడంతో పాటు ప్రశంసా పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నవంబర్ నెలలో జరిగిన స్పెషల్ లోక్ అదాలత్ కేసులలో కమీషనరేట్ పరిధిలోనే 51 కేసులు పరిష్కరించి మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు.

# ఆంగ్ల భాషలో ప్రావీణ్యం సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు



## - మండల విద్యాశాఖాధికారి శ్రీదేవి

దంతాలపల్లి, నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య):కంప్యూటర్ యుగంలో ఆంగ్లం భాషలో ప్రావీణ్యం సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు పొందే అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని మండల విద్యాశాఖాధికారి శ్రీదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దంతాలపల్లిలో తెలంగాణ ఆంగ్ల భాష ఉపాధ్యాయ సంఘం (ఎల్టా) ఆధ్వర్యంలో జరిగిన ఇంగ్లీష్ ఒలింపియాడ్ ఎడుటాక్, ఎడ్యుకెస్ట్ ప్రతిభా పోటీల సందర్భంగా ప్రశ్నా పత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఇంగ్లీష్ అంటే ఉండే భయాన్ని విడనాడి ఆసక్తితో, తమకు బంగారం లాంటి భవిష్యత్తు అందించే భాష అని గ్రహించి ఇష్టపడి నేర్చుకొని ప్రావీణ్యం సాధించాలని సూచించారు. ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దంతాలపల్లి విద్యార్థులు సిరి చందన, సాత్విక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల నుండి తిరుమలేష్ ,హరీష్ లు జిల్లాకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఎల్టా మండల కన్వీనర్ సురేష్ కుమార్ ,కొ-కన్వీనర్ రామయ్య, ఎల్టా మండల నాయకులు సురేందర్ గుప్తా, వెంకన్న,, హరిబాబు,రామ్మూర్తి, నరేష్ పాల్గొన్నారు.




# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలి

**- గూడూరు సర్పంచ్ అభ్యర్థిగా వాంకుడోత్ సునీత నామినేషన్**

**- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**



గూడూరు నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య ) సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు గురువారం రోజున మేజర్ గ్రామపంచాయతీ గూడూరు సర్పంచ్ అభ్యర్థిగా వాంకుడోత్ సునీత నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ లు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ కార్యకర్తలతో కలిసి అంగడి సెంటర్ నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు భారీగా ర్యాలీ నిర్వహించి సర్పంచ్ అభ్యర్థి సునీత కొమ్మాలు నాయక్ నామినేషన్ దాఖలు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి గారు జిల్లా నాయకులు మాధవ పెద్ది రమేష్ రెడ్డి. మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి. గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెలు వెంకన్న. గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. నెక్కొండ మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్సు బిక్షపతి భాగ్యలక్ష్మి,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల యాకయ్య. బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్. జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్. ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్. మండల కార్యదర్శి సూర గంగయ్య. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన అలేఖ్య

**– ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్**



కేసముద్రం,నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ కు చెందిన విద్యార్థిని బానోత్ అలేఖ్యఈ నెల 24వ తేదీన మహబూబాబాద్ జూనియర్ కళాశాల గ్రౌండ్ నందు జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యం లో నిర్వహించిన సీనియర్ ఎంపిక అత్యంత ప్రతిభ కనపరచి రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్ తెలిపారు. గురువారం ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్ మాట్లాడుతూ..ఈ పోటీలు ఈ నెల 28 నుండి 30 వరకు సంగారెడ్డి జిల్లాలోని సెయింట్ ఆంటోనీ పాఠశా లలో జరుగుతాయని, తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన అలేఖ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, ఉపాధ్యాయులు పి. నరసింహారెడ్డి,ముదిగిరి సదయ్య, సురేష్, మధు, భద్ర సింగ్,కే శ్రీనివాస్, మదన్మోహన్,జి శ్రీనివాస్, విజయ్ చందర్, కృష్ణవేణి, శ్రీవిద్యతోపాటు, సీనియర్ క్రీడాకారులు ఎం. యాకయ్య, ప్రవీణ్, సుధాకర్, బిక్షపతి,వెంకన్న తదితరులు అభినందించారు.

# రేషన్‌షాపుల్లో ఎలక్ట్రానిక్ కాంటాలకు లాకింగ్ తప్పనిసరి



భీమదేవరపల్లి, నవంబర్ 27(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా ఉన్న రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసిన ప్రతి ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్‌కు లాకింగ్ తప్పనిసరిగా చేయాలని తూనీకల కొలతల శాఖ అధికారులు స్పష్టం చేశారు. గురువారం లీగల్ మెట్రాలజీ విభాగం ఇన్స్పెక్టర్ విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో రేషన్‌షాపుల్లో వేయింగ్ మిషన్‌ల లాకింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ%% రేషన్ డీలర్లు, దుకాణ యజమానులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. కాంటాల్లో ఎలాంటి లోపాలు, మార్పులు చోటుచేసుకున్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ నియమావళి ప్రకారం లాకింగ్ చేయని మిషన్‌లు గుర్తించిన వెంటనే చర్యలు తప్పవని చెప్పారు. లాకింగ్ కార్యక్రమంలో సీనియర్ టెక్నికల్ అసిస్టెంట్ మహమ్మద్ ఇస్మాయిల్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో చెన్నూర్ క్రీడాకారులు






పాలకుర్తి నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : నెల2 వ తేది న జనగామ జిల్లాలోని ప్రిస్టన్ హై స్కూల్ లో జరిగిన జనగామ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ సాఫ్ట్ బాల్ సెలక్షన్ ట్రయల్స్ లో పాల్గొన్న పాలకుర్తి మండలంలోని చెన్నూర్ గ్రామానికి చెందిన బాలబోయిన సందీప్, రావుల కుమారస్వామి లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ ఎంపిక పోటీలలో దాదాపుగా 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపిక అయిన క్రీడాకారులు ఈ నెల 28, 29, 30 తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలోని ఇచోడ్ లో జరిగే 12వ తెలంగాణా రాష్ట్ర స్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొననున్నారు. వారిని చెన్నూర్ గ్రామ పెద్దలు, సీనియర్ క్రీడాకారులు సందీప్, కుమారస్వామి లను అభినందించారు.

# బీసీల గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- 29న జరిగే దీక్ష దివాస్‌ను విజయవంతం చేయాలి**

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత నాయక్**



మహబూబాబాద్ నవంబర్ 27మేజర్ న్యూస్ (సూర్య) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెకి బిసిల గొంతు కోసిదని బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత నాయక్ అన్నారు.గురువారం బిఆర్ ఎస్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన 24శాతం కూడా అమలుచేయకుండా కేవలం 17శాతం ఇచ్చి బిసిలను మోసం చేసిందని అన్నారు.బిసి నాయకులు మేల్కొని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అనే ఆయుధం ద్వారా బిసిలకు జరిగిన అన్యాయానికి జవాబు చెప్పాలని ప్రజలను కోరారు.అంతేకాకుండా రైతు బంధు, రైతు భీమా ,కల్యాణ లక్ష్మీ ,దళిత బంధు లాంటి గొప్ప కార్యక్రమాలను అటకెక్కించారని ఆవేదన వ్యక్తం చేశారు.మాజీ సిఎం కేసీఆర్ ఆనాడు కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో ,కేసీఆర్ శవ యాత్రన తెలంగాణ రాష్ట్ర జైత్ర యాత్రను అంటూ నవంబర్ 29 న దీక్ష తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, అలాంటి గొప్ప చరిత్రాత్మకమైన రోజును మనం స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.11 రోజులు పచ్చి మంచినీళ్లు కూడా ముట్టకుండా చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించిన తెలంగాణ జాతి పీత మన కేసీఆర్ అని పేర్కొన్నారు.వారు చేసిన ఈ సహసాన్ని ఎందరో అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత ,భవిష్యత్ తరాలకు చెరవేయాల్సిన బాధ్యత మనందరిదీ అని తెలిపారు.జిల్లా కు రైల్వే పి.ఓ.ఎచ్ (పిరియాడికల్ ఓవర్ హాలింగ్ )ఆర్.ఓ ఎచ్( రెగ్యులర్ ఓవర్ హాలింగ్) మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం రూ,908.15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినా భూమి కేటాయించకపోవడం తో రైల్వే మెగా డిపో ఇతర నియోజకవర్గాల ప్రజా ప్రతి నిధులు ఇక్కడి నుంచి తరలింపు ప్రక్రియకు పావులు కదుపుతుండడంగా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లు,ఎంపి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు.ఈ మెగా రైల్వే డిపో తరలింపు ప్రక్రియ కుట్రలను జిల్లా ప్రజా ప్రతి నిధులు అందరూ అఖిల పక్షాన్ని కలుపుకుని పోరాటం చేస్తామని అన్నారు. డిపో ఏర్పాటుకు చొరువ తీసుకోవాలని లేని యెడల రైల్వే మెగా డిపో ఏర్పాటు కు అన్ని రాజకీయ పార్టీల తో అఖిల పక్ష కమిటీని ఏర్పాటు చేసి సమర శీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 29న పార్టీ కార్యాలయంలో జరిగే దీక్ష దివాస్ విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,మాజీ జడ్పీ చైర్ పర్సన్ బిందు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మర్నేని వెంకన్న, బిఆర్ ఎస్ నాయకులు యాకుబ్ రెడ్డి,నీలం దుర్గేష్,వివిధ మండలాల అధ్యక్షులు ,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



పాలకుర్తి నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండలం లోని మల్లంపల్లి గ్రామానికి చెందిన రంగు కొమురమ్మ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ పరామర్శించి 25 కేజీల బియ్యం, నెల సరిపడా నిత్యావసరాలను అందజేసి ట్రస్ట్ తరుపున పూర్తి సహాయ సహకారలు ఉంటాయని ధైర్యం చెప్పడం జరిగింది ,మహాలక్ష్మి కూరగాయల దుకాణం వారి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి , ట్రస్ట్ ప్రతినిధి గుగ్గిళ్ళ రాజు,మృతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాలకు హాజరైన యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి



బచ్చన్నపేట నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట మండలం లో జరిగిన ఫలు కార్యక్రమాలలో కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి హాజరయ్యారు శ్రీనిది గార్డెన్స్ లో జరిగిన విలేఖరి మంచాల సంతోష్ కుమార్ కూతురి శారీ ఫంక్షన్కు హాజరై చిన్నారులను అశర్వదించారు అనంతరం బచ్చన్నపేట మాజీ సర్పంచ్ నల్లగొని బాలకిషన్ తమ్ముడి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని పెదరాంచెర్ల గ్రామంలో దయాకర్ రెడ్డి మామ దశదినకర్మలో పాల్గొన్నారు అనంతరం విలేకరులతో తో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మెజారిటీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల ఇన్చార్జ్ హరిబాబు సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి మహమ్మద్ మసూద్,బచ్చన్నపేట మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మల్లారెడ్డి జంగిడివిద్యనాద్, జ్యోతి భాస్కర్ మహిపాల్ రెడ్డి నీల రమేష్ చెరుకూరి శ్రీనివాస్, ఆగయ్య దతరపు నరేష్, కర్రె నరేష్ కిష్టయ్య, యాదగిరి,బద్రి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జయంతి ఉత్సవాల ప్రచార పోస్టర్ ఆవిష్కరణ




హనుమకొండ టౌన్, నవంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య : తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో జనవరి 25న నిర్వహించనున్న స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల ప్రచార పోస్టర్ ను కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు,సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య బి సురేష్ లాల్ తెలుగు వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ తో కలిసి ఆవిష్కరించారు. గురువారం విశ్వవిద్యాలయంలోని అర్థశాస్త్ర విభాగంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ లాల్ మాట్లాడుతూ తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద,సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించాలనే సంకల్పం గొప్పదన్నారు. సంస్థ ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. సురేష్ లాల్ ను సంస్థ బాధ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక చైర్మన్ పోలోజు రాజ్ కుమార్,వేముల తిరుపతి రెడ్డి,జోనగోని యాదగిరి గౌడ్,సుద్దాల విద్యాసాగర్ పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలు ఉపసంహరించాలి

**- బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు**



హనుమకొండ టౌన్, నవంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య : కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించాలని రైతు ,వ్యవసాయ కార్మిక డిమాండ్స్ ఆమోదించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం దేశవ్యాప్తంగా లక్షలాది మంది అణచివేతను సైతం అధిగమించి కార్మికులు కర్షకులు కూలీలు రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు సమర శంఖం పూరించారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్లు తెరిచి కార్మిక, కర్షక, ఉపాధి కూలీల వ్యతిరేక విధానాలను విడనాడాలన్నారు. ఉపాధి హామీ పథకానికిరూ.2లక్షల 70 వేల కోట్లు కేటాయించాలని, ఏడాదిలో200 రోజులు పనులు కలిగించి రోజుకు రూ.800 కూలి ఇవ్వాలన్నారు. పట్టణ ప్రాంతాలలో ఉపాధి పనులు కల్పించాలన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను, 8 గంటల పని దినాన్ని 12 గంటలకు అమలులోకి తెస్తున్నారన్నారు. కార్మికులను బానిసలుగా మార్చే లేబరు కోడ్ లను తెచ్చిన కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని , కనీస వేతనాల హక్కులు రక్షించాలన్నారు. వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు కోసం 13 నెలల పాటు ఢిల్లీలో పోరాడి 700 మంది రైతులు అమరులై రద్దు చేయించుకున్నారన్నారు . రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని, గిరిజన హక్కులను కాపాడడానికి అటవీ హక్కుల చట్టం సక్రమంగా అమలు జరపాలన్నారు. మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల ను విడనాడకుంటే పోరాటాలు ఉధృతమవుతాయని వెంకట్రాములు హెచ్చరించారు.

## ఎస్‌డబ్ల్యూఎం, యుజీడీ స్ట్రాంవాటర్ డ్రైన్ అంశాలపై సాంకేతిక చర్చ

**- సిడిఎంఎ,ఈఎన్‌సి ,సౌత్ ఆసియా ప్రతినిధులతో వర్చువల్ సమావేశం**

**- బల్దియా ప్రధాన కార్యాలయం నుండి హాజరైన కమిషనర్**



వరంగల్ టౌన్, నవంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య : నగరంలో కొనసాగుతున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ తో పాటు ఏర్పాటు చేయనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం స్ట్రాం వాటర్ డ్రైన్ తదితర అంశాల పై సి డి ఎం ఎ,ఈ ఎన్ సి ,సౌత్ ఆసియా ప్రతినిధులతో గురువారం వర్చువల్ గా సాంకేతిక అంశాల పై నిర్వహించిన సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ బల్దియా ప్రధాన కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భం గా కమిషనర్ ఎస్ డబ్ల్యూ ఏం అంశం పై నగరం లో కొనసాగుతున్న పద్ధతులను వివరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు పై ఇప్పటివరకు చేపట్టిన ప్రగతిని తెలియజేశార. కార్యక్రమం లో ఎస్ఈ సత్యనారాయణ, యు జీ డి ప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించిన పెద్ది సుదర్శన్ రెడ్డి




నర్సంపేట నవంబర్27 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నల్లబెల్లి మండల కేంద్రంలో దుగ్గొండి మండల బీ.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ది మాట్లాడుతూ బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి సర్పంచ్ ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మేనిఫెస్టోలో,కామారెడ్డి డిక్లరేషన్లో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ 17 శాతం రిజర్వేషన్ కూడా నేడు బీసీలకు ఇవ్వలేదని మండిపడ్డారు.గత రెండు సంవత్సరాలుగా గ్రామాలను అభివృద్ధి చేయని కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలలో ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. కేసీఆర్ పాలనలోనే నియోజకవర్గ అభివృద్ధి గ్రామాల అభివృద్ధి జరిగిందని నర్సంపేట నియోజకవర్గం లో బలహీనవర్గాలకు 54 శాతం సర్పంచ్లను,ఎంపీటీసీలను, జడ్పీటీసీ లను,సహకార సంస్థ చైర్మన్, లను చేసింది బి ఆర్ ఎస్ పార్టీ అని గుర్తు చేసారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రిజర్వేషన్లు అంత డ్రామా అని పాత పద్ధతిలోనే పాత రిజర్వేషన్ల ప్రకారం ఓట్లు పెట్టాలని కోర్టు చెబితే బీసీలకు కొన్ని మండలాలలో ఒక్క స్థానం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ పైన బీసీలు ఆగ్రహంతో ఉన్నారని యూరియా బస్తా దొరకక రైతులు అరి గోసపడ్డారని స్థానిక నాయకులు కానీ,అధికార పార్టీ ఎమ్మెల్యే గాని ఒక్కరు కూడా పట్టించుకోలేదని ఫోన్ చేసి ఒక లారీ కూడా అదనంగా తెప్పించ లేదని విపర్శించారు.ప్రజలను రైతులను రోడ్లమీదకి లాగింది కాంగ్రెస్ పార్టీ అన్నారు.అన్ని పథకాలు రైతుల ముందు ప్రవేశపెట్టింది కేసీఆర్ ప్రభుత్వం అని రైతులకు నష్టం జరిగితే ప్రతి ఇంటింటికి నష్టపరిహారం అందించింది కేసీఆర్ ప్రభుత్వం అని గుర్తు చేసారు. రైతులకు ఆశించిన దిగుబడి రాలేదని మన ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంటల పరిశీలన అని హెలికాప్టర్లో వచ్చాడు, హనుమకొండ కలెక్టరేట్లో దిగిండు, అరగంట ఫోటోలకు వీడియోలకు ఫోజులిచ్చిండు, తిరిగి ప్రయాణమై వెళ్ళిపోయాడు,పైసా నష్టపరిహారం ఇచ్చి పాపాన పోలేదు అన్నాడు. ఆనాడు 33 శాతం మాత్రమే లోబడి ఉంటే నష్టపరిహారం అందించి రాజకీయాలను పక్కకు పెట్టి రైతుబిడ్డగా,ఆనాడు మీ బిడ్డగా,నేను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు,కెసిఆర్ జ్వరంతో ఉన్నకూడా ఉగాది పండుగ నాడు దుగ్గొండి మండలం పంట చేనులలో నష్టపోయిన పంటను చూపించి రైతులను ఓదార్చిణ ఘనత బిఆర్ఎస్ పార్టీది అని కొనియాడారు. నేడు మంత్రులు హెలికాప్టర్ లోనే తిరుగుతారు కలెక్టర్ ఆఫీస్ కి వస్తారు కాని ఎమ్మెల్యే రైతుల గురించి మాట్లాడడు అన్నారు. రైతుల గురించి మాట్లాడే వాళ్లు అధికార పార్టీ నాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లాలలో నర్సంపేటలో ఒక్కరు కూడా లేరు అని హేళన చేశారు. ఏ రైతైన 50 శాతం సబ్సిడీ ఇచ్చేటువంటి కంకి కోసే కొడవలి నుంచి మొదలు పెడితే 25 లక్షల హార్వెస్టర్ కి కూడా 50% పథకాన్ని కెసిఆర్ ప్రభుత్వంలో 75 కోట్ల రూపాయలతో వ్యవసాయ యాంత్రికరణ పథకం తీసుకురావడం జరిగిందనారు.నర్సంపేట నియోజకవర్గం రైతుల కొరకు 15 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు అయితే 60 కోట్ల రూపాయలు మునిగిపోయాయి.దొంతి మాధవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పుణ్యాన రైతులకు మన ప్రాంతానికి వచ్చినటువంటి బహుమానం ఇదని రైతుల పరంగా పాలన పడిపోయింది పంటల ధరలు దిక్కులేదు,అందులో ప్రధానంగా ఐకెపి గ్రూపులకు ఇవ్వాలని వివో సంఘాలకు ఇవ్వాలని ఊర్లో ఉన్న మహిళలందరికీ లబ్ధి చేకూరుతుందని కమిషన్ వచ్చే కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇస్తున్నారు ఎన్ని వేలమంది మహిళలు ఆర్థికంగా నష్టపోతున్నారనేది ఒకసారి ఆలోచించాలి ప్రతి మహిళకు నెలకు 2500 ఇస్తాం అని చెప్పారు, కాంగ్రెస్ బాకీ కార్డు మన ఇంటింటికి పంచాం, మళ్లీ వస్తది బాకీ కార్డు, పోల్ చిట్టికి అంటించి ప్రతి ఇంటింటికి, అక్క చేతుల రైతన్న చేతుల,నిరుద్యోగ తమ్ముళ్ల చేతుల,వికలాంగుల సోదరుల చేతుల, రైతన్నల చేతుల పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ తరపున కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ జెడ్పీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీపీ,మాజీ పాక్స్ ఛైర్మెన్లు,నియోజకవర్గ యూత్ కన్వీనర్,క్లస్టర్ బాధ్యులు,మండల పార్టీ నాయకులు,మాజీ ఎంపిటిసిలు,సర్పంచ్ లు,గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు,అన్ని గ్రామాల పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు



# ప్రజలకు అందుబాటులో ఆన్లైన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం

పాలకుర్తి నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ ఎదురుగా, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు పసులాది ప్రశాంత్ ఆధ్వర్యంలో నూతనంగా



ఏర్పాటు చేసిన జనతా కన్సల్టెన్సీ కేంద్రాన్ని, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఆన్లైన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. ఆమె వెంట, కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార్ స్వామి, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య,పాలకుర్తి పట్టణ పార్టీ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,మండల మైనార్టీ సెల్ నాయకుడు మహ్మద్ యాకుబ్ బంగ్లా,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గాదెపాక భాస్కర్,బొమ్మగాని భాస్కర్, మోలుగురి యాకయ్య, ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



తరిగొప్పుల నవంబర్ 27 మేజర్ న్యూస్ సూర్య : తరిగొప్పుల మండల కేంద్రనికి చెందిన టిఆర్ఎస్ నాయకులు బుస యాదగిరి తండ్రి బూస రామస్వామి మంగళవారం రోజున మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గురువారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్నింపారు ఈకార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన బాలికలు



శాయంపేట, నవంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో ఆంగ్ల భాష ఉపాధ్యాయుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి తెలంగాణ ఒలంపియాడ్ పరీక్షలో శాయంపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న దీవెన మొదటి బహుమతి సాధించింది. ఎడ్యు క్వెస్ట్ సీనియర్ విభాగంలో ఎండి రేష్మ మొదటి బహుమతి సాధించగా జూనియర్ విభాగంలో బిరుస్మిత ప్రథమ బహుమతి సాధించింది. నాలుగు బహుమతులకు గాను మూడు బహుమతులు పాఠశాల విద్యార్థులు సాధించారు. ఈ విద్యార్థులు జిల్లా స్థాయికి అర్హత సాధించారు. ఈ సందర్భ ంగా పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు శేఖర్ బాబుకు బహుమతులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల నుండి మరిన్ని బహుమతులు గెలుపొ ందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీ.ఎస్.పీ నాయకున్ని పరామర్శించిన: వైనాల కార్తీక్



నర్సంపేట నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం బండవుతపురం గ్రామ నాయకులు మరుపట్ల అజయ్ ఇటీవలే ప్రమాదవశాతు ఆక్సిడెంట్ జరిగి హన్మకొండలోని గార్డియన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చికిత్స పొందుతున్న అజయ్ ని నర్సంపేట జోనల్ ఇంచార్జ్ వైనాల కార్తీక్ పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంతో ఉండాలని మీకు ఎప్పుడూ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని గుండె ధైర్యాన్ని నింపారు.అనంతరం డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యాన్ని అందించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కార్యదర్శి మరుపట్ల నవీన్,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డిరాజుల బిక్షమయ్యకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



దేవరుప్పుల నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన రెడ్డిరాజుల బిక్షమయ్య మరణించగా గురువారం వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ జనగామ జిల్లా అధ్యక్షుడు కాసారపు ధర్మారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పులయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు రెడ్డిరాజుల రమేష్ బోనగిరి యాకస్వామి నడిది చల్మారెడ్డి నీలారపు వెంకన్న కాంగ్రెస్ సోషల్ మీడియా రెడ్డిరాజుల ఎల్లప్ప పల్లపు రవి తోటకూరి వెంకన్న భాషిపాక ఐలయ్య రేగటి సోమన్న జక్కుల గంగరాజు పులిగిల్ల ఎల్లయ్య రెడ్డిరాజుల యాకస్వామి కావటి రమేష్ నాతి పూర్ణచందర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన నామినేషన్ల పర్వం

## - మొదటిరోజు 30 సర్పంచ్,నామినేషన్లు
## - 17 వార్డు సభ్యుల దాఖలు
## - ఎంపీడీవో సింగారం కుమార్





నెల్లికుదురు,నవంబర్,27,మేజర్ న్యూస్ (సూర్య) : సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలంలో 9 క్లస్టర్ సెంటర్లుగామొదటి విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నెల్లికుదురు మండలంలో31 గ్రామపంచాయతీలలో నామినేషన్ ప్రక్రియ కొనసాగింది.ఇందులో అన్ని గ్రామ పంచాయతీలకు 30సర్పంచు నామినేషన్లు,17వార్డు సభ్యుల నామినేషన్లు దాఖలు అయినట్లు మండల అభివృద్ధి అధికారి సింగారపు కుమార్ తెలిపారు.

# గ్రామ బలగంతో ఎదళ్ల పూలమ్మ నామినేషన్

## - ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు





నెల్లికుదురు, నవంబర్ 27 మేజర్ న్యూస్( సూర్య)మండలంలోని పార్వతమ్మగూడెం సర్పంచ్ అభ్యర్థిని గా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత, మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ల యాదవ రెడ్డి తల్లి పూలమ్మ నామినేషన్ దాఖాలు చేశారు.నామినేషన్ సమర్పించడానికి ముందుగా స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో కుటుంబ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎన్నికల అధికారికి నామినేషన్ సమర్పించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సొంటి రెడ్డి మల్లారెడ్డి,మట్ట నర్సి రెడ్డి, వెంకట్రాంనర్సింహా రెడ్డి,వెంకట్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ నిదానంపల్లి ప్రవీణ్,వేముల వెంకట్ రెడ్డి,కర్ణాకర్ రెడ్డి,దామోదర్ రెడ్డి,తోట యాకయ్య, పెరుమాండ్ల జగన్, రాములు తో పాటు పాల్గొన్నారు.

# చేనేత సంఘ ఎన్నికలు మరచిన రాష్ట్ర ప్రభుత్వం

## - స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు చేనేత సంఘ ఎన్నికలు నిర్వహించాలి
## - అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి బాసాని బాలకృష్ణ



శాయంపేట, నవంబర్ 27, మేజర్ న్యూస్ సూర్య : చేనేత సహకార సంఘ ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యత ప్రదర్శి స్తుందని,స్థానిక సంస్థల ఎన్నికల తో పాటు మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి బాసాని బాలకృష్ణ అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి చేనేత సంఘానికి పర్సన్ ఇన్చార్జిగా పాలకవర్గాన్ని కొనసాగిస్తూ ఎన్నికలు పెట్టకుండా నిర్లక్ష్యానికి గుర్తు చేస్తున్నారని తెలిపారు. చేనేత సంఘం కు ప్రభుత్వం నుండి వచ్చిన నిధులపై విచారణ చేయాలని అధికారులకు విన్నవించుకుంటే సంఘ పాలకవర్గం రాజీనామాను ఆమోదించి స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలని అన్నారు. ప్రభుత్వాన్ని ఇప్పటికైనా చేనేత సొసైటీ నిధులకు సంబంధించి విచారణ చేసి స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు చేనేత సంఘానికి కూడా ఎన్నికలు నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# కేసముద్రం మండలంలో తొలి రోజు సర్పంచ్ గా 21, వార్డు సభ్యులుగా నలుగురు నామినేషన్ దాఖలు

కేసముద్రం,నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఈనెల 27వ తేదీన ప్రారంభం కాగా తొలి రోజైన గురువారం కేసముద్రం మండలంలో 21 మంది సర్పంచ్ గా, నలుగురు వార్డు సభ్యులుగా పోటీ చేసేందుకు నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు కేసముద్రం ఎంపీడీవో క్రాంతి తెలిపారు.

# బూస రామస్వామి కుటుంబాన్ని పరామర్శించిన పల్లా



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి నవంబర్ 27 మేజర్ న్యూస్) :జనగామ జిల్లా తరిగొప్పుల బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త భూసా యాదగిరియాదవ్, బూస నరసయ్య తండ్రి, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ పూర్వ వరంగల్ జిల్లా ఇంచార్జ్ బూస రమేష్ యాదవ్, (తాత )బూస రామస్వామి, అనారోగ్యంతో మంగళవారం రోజున మరణించడం జరిగినది, ఇది తెలుసుకున్న జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, గురువారం రోజున బూస రామస్వామి యాదవ్,కుటుంబాన్ని పరామర్శించి రామస్వామి, నలుగురికి ఆదర్శంగా ఒకరితో ఏమి అనిపించుకోకుండా తను ఆదర్శ మరణం పొందారు అని అన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిల్ జగన్మోహన్ రెడ్డి, సీనియర్ కార్యకర్తలు జూమ్ లాల్ నాయక్ మాజీ జెడ్పిటిసి పద్మజా వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు చిలువేరు లింగం, గ్రామ శాఖ అధ్యక్షులు అంకం రాజారామ్, మాజీ సర్పంచ్ ప్రభుదాస్, టిఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు,సుంకరి రాజయ్య, ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, పొగాకుల రవి, తాళ్లపల్లి రాజేశ్వర్గౌడ్, తాళ్లపల్లి పోచయ్య గౌడ్, పాండ్యాల రమేష్, గౌడ్ఎదునూరి నరసింహులు, ఇరుమల్ల రాజయ్య సుంకరి సారయ్య, ఆవుల కనకయ్య, సంపత్, సొంటెక్క మొగిలి, పరమాని కొమురయ్య, గొలుసుల రవి, సుంకరి రవి, గుండె వేన రాజయ్య, పురుమని రాజు సోషల్ మీడియాకు కన్వీనర్ కొండ కుమార్, మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి అడుగుజాడల్లో, సర్పంచ్ బరిలో చౌదర్పల్లి విజయ భాస్కర్

## - గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా! ఆశీర్వదించండి
## - అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాల సమర్పణ



లింగాలఘణపురం నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : మాణిక్యపురం గ్రామ సర్పంచ్ పదవికి చౌదర్పల్లి విజయభాస్కర్ గురువారం అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని విజయ భాస్కర్ తెలిపారు. గ్రామ అభివృద్ధి ఇప్పటికీ నామమాత్రంగానే ఉందని, సర్పంచ్‌గా ఎన్నికైతే అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తానని పేర్కొన్నారు. తాగునీటి శుద్ధి, వీధిదీపాల మరమ్మతులు, కాలువల శుభ్రత, మహిళలు, యువత కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, రైతుల సమస్యల పరిష్కారం తమ ముఖ్య ప్రాధాన్యతలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు చెప్పాల కనకరాజు, పాలసెంటర్ చైర్మన్ రాగం నారాయణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ కర్ణాకర్, రమేష్,వెంకటేష్, రాము, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ ఒలంపియాడ్ విజేతలకు బహుమతులను అందజేసిన ఎంఈఓ



పెద్దవంగర, నవంబర్ 27, (సూర్య న్యూస్): మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలో నిర్వహించిన ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఇంగ్లీష్ ఒలంపియాడ్ మరియు ఎడ్యుకేషన్ అనే అంశాలలో పోటీలను గురువారం నిర్వహించారు. ప్రథమ బహుమతిగా సీనియర్ విభాగంలో చిట్యాలకు చెందిన రాపోలు రవికీర్తన్, మరియు జూనియర్ విభాగంలో దేశెట్టి శరణ్య ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలకు మండల విద్యాశాఖ అధికారి బుదారపు శ్రీనివాస్, ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎల్టా మండల కన్వీనర్ జి శివకుమార్, డి కె వెంకటేశ్వర్లు, తకి పాషా, అంజయ్య, భాస్కర్, రాజలింగం, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పోకెన్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్ట్ నిర్వహణ



బచ్చన్నపేట నవంబర్ 27 మేజర్ న్యూస్(సూర్య) : ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర వ్యాప్తంగా పిల్లలో స్పోకెన్ ఇంగ్లీష్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ ను అభివృద్ధి చేయడానికి, భాషా సామర్థ్యాలను పెంపొందించడానికి ఇంగ్లీష్ ఒలింపియాడ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది, ఇందులో బచ్చన్నపేట మండల స్థాయి లో గురువారం నిర్వహించిన ఒలింపియాడ్ కాంపిటీషన్స్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోచన్నపేట విద్యార్థులు, సీనియర్ మరియు జూనియర్ విభాగంలో వరుసగా కొయ్యడ ప్రణవి,గుడికందుల మేఘవర్ధన్ మొదటి స్థానములో నిలిచి జిల్లా స్థాయి ఒలింపియాడ్ టెస్ట్ కు ఎంపికయ్యారు. అలాగే పడమటి కేశవాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అఖిల సీనియర్ విభాగంలో, బి. వైష్ణవి జూనియర్ విభాగంలో మొదటి స్థానములో నిలిచి జిల్లా స్థాయి లో నిర్వహించే కాంపిటీషన్స్ కు ఎంపికయ్యారు, ఈ కాంపిటీషన్స్ లో మండలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు 6 నుండి 10 వ తరగతికి చెందిన వారు పాల్గొన్నారు. ఈ కాంపిటీషన్స్ లో పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి జీవనకుమారి, ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎల్టా మండల కోఆర్డినేటర్ భాస్కరుని పృథ్వీరాజు, ఆంగ్ల ఉపాధ్యాయులు, మరియు వివిధ పాటశాలల ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఆర్ యాదగిరి, జయశ్రీ, స్నేహలత, నుస్రత్ సుల్తానా, శిరీష, మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభ్యర్థి ఎవరైనా గెలిపించుకునే బాధ్యత మనదే

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలి
- సర్పంచ్ స్థానానికి పోటీ చేసే అభ్యర్థుల జాబితా సేకరణ
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరామ్



దేవరుప్పుల నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సర్పంచ్ అభ్యర్థికి రిజర్వేషన్ ఎస్సి జనరల్ కు కేటాయించగా సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ కు అందుజేశారు. ఈ సందర్భంగా నల్ల శ్రీరామ్ మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థి సమర్థవంతుడై ఉండాలని, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సర్పంచ్ అభ్యర్థిని ఎవరిని నియమించినా అంగీకరించి ఆ అభ్యర్థిని బలపరచాలని ఆ అభ్యర్థిని కష్టపడి గెలిపించ ుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను గడప గడపకు తెలుపాలని, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజయ డైరీ ఛైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడపెల్లి పుల్లయ్య, మండల మైనారిటి సెల్ అధ్యక్షుడు మహ్మద్ రసూల్, ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ మాజీ ఎంపిటిసి మహ్మద్ జాకిర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దుల పరుశరాములు ఓడపెల్లి రవి దుద్దుల సత్తయ్య పులిపంపుల భాస్కర్ మహ్మద్ షబ్బీర్ దుర్గరాజు రాములు యువజన నాయకులు సురేష్ మురళి నిఖిల్ కిషన్ ఉమేష్ ముఖ్య నాయకులు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

**- టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**



పెద్దవంగర: నవంబర్ 27: (సూర్య న్యూస్): స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులని గెలిపించాలని టిపిసిసి ఉపాధ్యక్షురాలు పిలుపునిచ్చారు. గురువారం పెద్దవంగరం ఆర్ సి తండాకు చెందిన బిఆర్ఎస్ మాజీ ఉప సర్పంచ్ జాటోత్ అమల సక్రు నాయక్ మరియు వార్డు సభ్యుడు జాటో భోజ్యా నాయక్‌లు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలు మాట్లాడుతూ సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉన్నదని సూచించారు. రెండు మూడు రోజులలో పెద్దవంగర మండలం నుండి బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల నాయకులు ఆర్సి తండాకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలను జయప్రదం చేయండి

**- పాస్టర్ నర్సింగరావు క్రిస్మస్ వేడుకల కమిటీ అధ్యక్షులు**



జనగామ టౌన్ నవంబర్ 27మేజర్ న్యూస్ సూర్య జనగామ పట్టణంలోని డిసెంబర్ నెల 4వ తారీఖున జనగామ పట్టణ క్రిస్మస్ వేడుకలు జయప్రదం చేయాలని క్రిస్మస్ వేడుకల అధ్యక్షులు రెవరెండ్ జి నర్సింగరావు పాస్టర్ తెలిపారు నాలుగో తారీఖు బేస్తవారం ప్రెస్టన్ గ్రౌండ్ లో సాయంత్రం 6 గంటలకు క్రిస్మస్ వేడుకలు జరుగుతాయి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రెవరెండ్ డాక్టర్ పాల్ ఇమ్మానుయేల్ క్రైస్ట్ టెంపుల్ విజయవాడ వారు స్వస్థత వరములు మరియు ఇంటర్నేషనల్ సువార్తికులు వస్తున్నారు కావున పట్టణ పుర ప్రముఖులు మరియు సంఘ పాస్టర్లు సంఘ విశ్వాసులు మరియు జనగామ పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ వేడుకలకు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం అద్భుతమైన క్యాండిల్ సర్వీస్ కేక్ కటింగ్ ఉంటుంది కావున జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో వేడుకల కార్యదర్శి పాస్టర్ ఎం జేమ్స్ డేవిడ్ ట్రెజరర్ మేకల ఎస్ పాదం పాస్టర్ నీలం ఫ్రాన్సిస్ సీనియర్ పాస్టర్ మురికిపూడి డా బాబురావు సీనియర్ పాస్టర్, నల్ల జాన్ పాస్టర్ సామ్సన్, పాస్టర్ శైలేష్ పాస్టర్ రాజశేఖర్ దామెర జేమ్స్, గాదర వెంకటేశం, పశుల యెబెల్, రావెల రవి జోగు ప్రకాష్ నిర్మల రాజరత్నం,అబ్రహం లింకన్, బోట్ల నర్సింగరావు, వడ్డేపల్లి బ్లెస్సింగ్స్ టన్,రోడ్డ సాల్మన్రాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**- కాంగ్రెస్ పార్టీ లో చేరిన బీఆర్ఎస్ మాజీ వైస్ ఎంపిపి**







లింగాలఘణపురం నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆధ్వర్యం లో జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు శివకుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జీడికల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ మండల వైస్ ఎంపిపి కొండబోయిన కిరణ్ కుమార్, కెకె రాములు, నర్సిరెడ్డి, కి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామశాఖ అధ్యక్షులు కొండబోయిన రాజు, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు కొండబోయిన మహేష్,ఎంపెల్లి ప్రభాకర్ రెడ్డి,కొండబోయిన రమేష్, కొండబోయిన సంపత్, బీరం లక్ష్మరెడ్డి, శనిగరం సోమయ్య, ఉడుగుల వెంకన్న,దేవరాయ రాజు, కసబు మల్లేష్, నర్ర దిలీప్ రెడ్డి పాల్గొన్నారు.

## జనగామలో బ్రూస్ లీ జన్మదిన వేడుకలు



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 27 మేజర్ న్యూస్): జనగామ జిల్లా కేంద్రంలోని ఏబీవీ జూనియర్ కాలేజీలో విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్ లెజెండ్ బ్రూస్ లీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఇన్స్ స్ట్రక్టర్ అక్షిత్ మణి వర్ధన్, జెస్సిక, పూజ, కృపావతి, హృతిక,అశ్విత్, జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదల్ల యాదవరెడ్డి



నెల్లికుదురు నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) మండలకేంద్రానికి చెందిన బొమ్మినేని లావణ్య అజయ్ దంపతుల కూతురు పరిణిత శ్రీ,కుమారుడు అశ్వాక్ సాయిల నూతన వస్త్రా, ఫల పుష్పాలంకరణ పంచ కట్టువేడుక గురువారం అమూల్య గార్డెన్స్ లో నిర్వహిస్తుండగా ఆవేడుకకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదల్లయాదవరెడ్డి మాజీజడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నాయిని శ్రీపాల్ రెడ్డి,పెరుమాండ్ల తిలక్ బాబు, అరుణ్ కుమార్, సట్ల యాకయ్య, జగన్ బాబు, సోమయ్య,యాకయ్య, ప్రవీణ్ కుమార్, పులి శ్రీను, నరసయ్య, సోమయ్య, బొంబాయి యాకయ్య, గౌరీ శంకర్,జి శ్రీను,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు

## - కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో 163 బిఎన్ఎస్ ఎస్ సెక్షన్ అమలు
## - మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్



కేసముద్రం,నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా పరిధిలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ దశను పూర్తిగా శాంతియుతంగా, నిష్పాక్షికంగా నిర్వహించేం దుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ డా.శబరీష్ తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, ఎన్నికల ప్రవర్తన నియమావళిని కఠినంగా అమలు చేస్తామని ఎస్పీ శబరీష్ స్పష్టం చేశారు. నామినేషన్ల సమయంలో ఎలాంటి అశాంతి, అవకతవకలు చోటు చేసుకోకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అలర్ట్‌లో ఉన్నట్టు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తెలిపారు.నామినేషన్ కేంద్రాల్లో పటిష్ట బందోబస్తు...జిల్లాలోని అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశామని,ప్రతి కేంద్రం వద్ద ఎస్సై, సీఐ, డీఎస్పీలు లు ప్రత్యక్ష పర్యవేక్షణ చేస్తారని,కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉంటుందని,అనుమతి పొందిన అభ్యర్థులు,వారి సహాయకులకు మాత్రమే ప్రవేశం ఉంటుందని,జనసమ్మర్దం, అనవసర గుంపులు, అతి ఉత్సాహ చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ తెలిపారు. ఎన్నికల నియమావళి కఠినంగా అమలు..ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో కోడ్ అమలులోకి వచ్చినట్టు ఎస్పీ డాక్టర్ శబరీష్ తెలిపారు.రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, కార్యకర్తలు చట్టం ప్రకారం ప్రవర్తించవలెనని జిల్లా ఎస్పీ తెలిపారు.చెక్‌పోస్టులు,వాహన తనిఖీలు..జిల్లా సరిహద్దుల్లో,ప్రధాన రహదారులపై చెక్‌పోస్టులు మరింత బలోపేతం చేస్తామని,అక్రమ నగదు, మద్యం, నిషేధిత వస్తువుల రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని,నగదు, విలువైన వస్తువులు తీసుకెళ్ళేట పుడు సంబంధిత రసీదు తప్పనిసరి ఉండాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ తెలిపారు. నివారణ చర్యలు ..గత ఎన్నికల్లో సమస్యలకు కారణమైన వ్యక్తులపై రెవెన్యూ అధికారుల సమక్షంలో బైండోవర్ చర్యలు తీసుకుంటామని,జిల్లాలో ఉన్న అన్ని లైసెన్స్ ఆయుధాలు తాత్కాలికం గా స్వాధీనం చేసుకుం టామని,ట్రబుల్ మేకర్లు, రౌడీషీటర్లు, కేడీలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ తెలిపారు. పర్యవేక్షణ,పెట్రోలింగ్..మండలాల వారీగా ప్రత్యేక నిఘా బృందాలు ఏర్పాటు చేశామని, 24 గంటలు పెట్రోలింగ్, డ్రోన్లతో నిఘా (అవసరం అనిపించే ప్రాంతాల్లో) నిర్వహి స్తామని,అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే డయల్ 100, జిల్లా కంట్రోల్ రూమ్‌కి సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సోషల్ మీడియా నిఘా..ఎన్నికల సమయంలో తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే పోస్టులు, ద్వేషపూరిత కామెంట్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని,వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లు బాధ్యత వహించాలని,రూమర్లు పంచే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అభ్యర్థులకు ముఖ్య సూచనలు..అనుమతి పొందిన వాహనాలే వినియో గించాలని,లౌడ్‌స్పీకర్ వాడకానికి ముందస్తు అనుమతి తప్పనిసరి తీసుకోవాలని, ర్యాలీలు కుల,మత విభేదాలు రేకెత్తించేలా ఉండ కూడదని,నామినేషన్ కేంద్రానికి అభ్యర్థి తోపాటు అనుమతి పొందిన సహాయకులకే ప్రవేశం కల్పించనున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా, శాంతియుత వాతా వరణంలో నిర్వహిం చేందుకు పోలీసులకు సహకరించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ కోరారు. కాగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు కేసముద్రం సీఐ సత్యనారాయణ ,ఎస్సై క్రాంతి కిరణ్ కేసముద్రం మండలంలోని వివిధ నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాలను పరిశీలించారు.

## ఆంగ్లభాష పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాలి
### - ఎంఈఓ కాలేరు యాదగిరి



కేసముద్రం,నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు ఆంగ్ల భాష పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాలని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. గురువారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన కేసముద్రం మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్, ఎడ్యుక్వెస్ట్ టాక్ పోటీలు కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్లో నిర్వహించారు. మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల నుండి సుమారు 40 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులు ఆంగ్లభాష పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ పోటీలలో విజేతలుగా ఎం వేద, జడ్పీహెచ్ఎస్ కల్వల, ఎం సహస్ర జెడ్పిఎస్ కల్వల, కే శ్రీవాణి జెడ్పిహెచ్ఎస్ తాళ్లపూస పల్లి, ఎండి, ఆఫ్రా నికాత్, జెడ్పిహెచ్ఎస్ కేసముద్రం స్టేషన్, ఎన్ రిత్విక్, టి ఎస్ ఎం ఎస్ కల్వల, డి, దేవి, కేజీబీవీ కేసముద్రం, జి చరణ్ టి ఎస్ ఎం ఎస్, కల్వల ప్రథమ బహుమతులు గెలుపొంది జిల్లాస్థాయి పోటీలకు అర్హత పొందినట్లు తెలిపారు.ఈ కార్య క్రమంలో కే.శ్రీనివాస్, బి. సత్యనారాయణ,అశోక్ ,జి. కృష్ణవేణి ,ఎల్.భద్ర సింగ్, ఎండి జావేద్ ,బి వీరభద్రం, శ్రీనివాస్ రెడ్డి ,లింగమూర్తి, అర్చన ,శివరాజ్, వీరబాబు, జడ్పీహెచ్ఎస్ ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు పి. నరసింహ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి మండలంలో నామినేషన్లు షురూ!
### - మొదటి రోజే సర్పంచ్‌కు 30, వార్డు సభ్యులకు 22 నామినేషన్లు




భీమదేవరపల్లి, నవంబర్ 27(మేజర్ న్యూస్ సూర్య): గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ భీమదేవరపల్లి మండలంలో గురువారం ప్రారంభమైంది. మండలంలోని 25 గ్రామాలు, 232 వార్డులకు సంబంధించి మొత్తం 8 క్లస్టర్లను ఏర్పాటు చేసి నామినేషన్ల స్వీకరణ ప్రారంభించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మొదటి రోజే సర్పంచ్ పదవికి 30 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 22 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు. ఈనెల 29వ తేదీ నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ కావడంతో అభ్యర్థులు తొందర పాటుకు పోకుండా, నామినేషన్ పత్రాలను సరిచూసుకొని జాగ్రత్తగా దాఖలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అనుచిత ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

## తాటికొండ రాజయ్య అడుగుజాడల్లో సర్పంచ్ బరిలో ఎడ్ల లావణ్య రాజు
### - గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా ,ఆశీర్వదించండి
### - అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాల సమర్పణ



లింగాలఘణపురం నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) :లింగాలఘణపురం గ్రామ సర్పంచ్ పదవికి ఎడ్ల లావణ్య రాజు గురువారం అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని ఎడ్ల లావణ్య రాజు తెలిపారు. గ్రామ అభివృద్ధి ఇప్పటికీ నామమాత్రంగానే ఉందని, సర్పంచ్‌గా ఎన్నికైతే అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తానని పేర్కొన్నారు. తాగునీటి శుద్ధి, వీధిదీపాల మరమ్మతులు, కాలువల శుభ్రత, మహిళలు, యువత కోసం నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, రైతుల సమస్యల పరిష్కారం తమ ముఖ్య ప్రాధాన్యతలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉడుగుల భాగ్య, కెమిడి వీరస్వామి, ఎదునూరి వీరస్వామి, బోయినీ యకన్న, తదితరులు పాల్గోన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం



కేసముద్రం,నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ విద్యార్థులు మహబూబా బాద్ లో మంగళ, బుధ వారాలలో జరిగిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా సీనియర్స్ విభాగంలో సేంద్రియ ఎరువులు తయారు యంత్రంను ప్రదర్శించి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించడమే కాకుండా రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఊటుకూరి సాక్షర ను, జూనియర్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించిన కుచన వైష్ణవిని ఘనంగా సన్మానించారు.అనంతరం కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడానికి మా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరచడానికి విద్యార్థులను సిద్ధం చేసిన పాఠశాల సైన్సు ఉపాధ్యాయుడు విష్ణును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగాలి

- ప్రతీ అంశం మీద అవగాహన కల్పించాలి
- లింగాలఘణపురం లో నామినేషన్ల ప్రక్రియ పరిశీలన
- ఎన్నికల జనరల్ అబ్జర్వర్ నిఖిల



లింగాలఘణపురం నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు నిఖిల నోడల్ అధికారులకు సూచించారు.గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి జనగామ జిల్లా కి జనరల్ అబ్జర్వర్ గా నిఖిల నియామకం అయిన నేపథ్యంలో గురువారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నోడల్ అధికార్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించాలని ప్రజాస్వామ్య బద్ధం గా ఎన్నికలు జరిగే విధంగా నోడల్ అధికారులు పని చేయాలన్నారు.ముందుగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా లో 3 విడత లుగా జరగనున్న ఎన్నికల ఏర్పాట్ల గురించి సవివరంగా అబ్జార్వర్ కి వివరించి ఎన్నికల నిర్వహణ కి పూర్తి ఏర్పాట్లు చేశామని తెలిపారు.ఆ తరవాత నోడల్ అధికారులుగా నియమితులైన అధికారులు వారికి కేటాయించి న బాధ్యతలను, వారి కార్యాచరణ ను అబ్జర్వర్ కి తెలిపారు.అనంతరం అబ్జర్వర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన ప్రతీ అంశం మీద అధికారులు శిక్షణ తీసుకొని పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.ప్రశాంత వాతావరణం లో పారదర్శకం గా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు.అనంతరం లింగాలఘణపూర్ గ్రామ పంచాయతీ ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో సందర్శించి నామినేషన్ ప్రక్రియ ను పరిశీలించారు.నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు.నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆమె సూచించారు.నామినేషన్ల ఫారాలను జాగ్రత్త గా ఒకటికి రెండు సార్లు అధికారులు సరిచూడాలన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జడ్పీ సీఈఓ మాధురి షా,వ్యయ పరిశీలకులు జయశ్రీ, డి ఆర్డీ వో వసంత, డీపీవో నవీన్, నోడల్ అధికారులు,మండల అభివృద్ధి అధికారి కేశవ శంకర్ రెడ్డి, తాహసిల్దార్ పీ రవీందర్, మండల పంచాయతీ అధికారి రఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు,ఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన కల్వల విద్యార్థి



కేసముద్రం,నవంబర్ 27, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం, కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బాస్కెట్బాల్ ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్ర స్థాయికి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందారు నరేందర్,ఫిజికల్ డైరెక్టర్ కొప్పుల శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్ జి ఎఫ్ ఐ ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 14 విభాగంలో ఎంపికలు జరిగిన సందర్భంగా గుండగాని ఉజ్వల్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక య్యారని తెలిపారు. కాగా ఈ పోటీలు నవంబర్ 28 నుంచి 30వ తేదీ వరకు సన్ ఫ్లవర్ వేదిక్ స్కూల్, కండ్ల కొయ్య మేడ్చల్, మల్కాజ్ గిరి జిల్లా నందు రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలో పాల్గొంటారని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని ఉజ్వల్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఏకాంబరం, బి. సత్యనారాయణ, టీ. సదానందం, వి.నాగేందర్, ఎం. యకంబ్రం,రాజేంద్ర చారి,ఎం. శ్రీనివాస్, బాల్ షవరెడ్డి, ఎండి. జుబేర్ అలీ,కె.పార్వతి, వి.రాము, నాగరాజు, లింగయ్య, ఉదయ్, సునీల్ , రాధా తదితరులు అభినందించారు.

# మనమంతా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉందాం

- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎవరైనా గెలిపించుకునే బాధ్యత మనదే
- సర్పంచి స్థానానికి పోటీ చేసే అభ్యర్థుల జాబితా సేకరణ
- బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి





దేవరుప్పుల నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కృషి చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి అన్నారు. గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలో మండల పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ లోడంగి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా దేవరుప్పుల గ్రామానికి బీసీ జనరల్ రిజర్వేషన్ రావడంతో బీఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసే అభ్యర్థుల జాబితాను గ్రామ ఇన్చార్జి మండల ముఖ్య నాయకులు గ్రామముఖ్య నాయకులు కార్యకర్తల సమక్షంలో సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యత మనపై ఉందని, అందుకు సమిష్టిగా కృషి చేయాలని పార్టీ కేడర్ కు పిలుపునిచ్చారు. మనమంతా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉందామని అభ్యర్థి ఎవరైనా గెలుపు బీఆర్ఎస్ దే కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవలం బిస్తున్న పాలన సక్రమంగా లేకపోవడంతోనే ఆయా పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో నాయకులు కార్యకర్తలు చేరుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాలు అభివృద్ధి చెందినాయి అంటే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనతోనే 10 ఏళ్ల పాటు మారుమూల గ్రామాలన్నీ ఎంతో అభివృద్ధి చెందాయని అభివృద్ధిని చూసి నేడు ఆయా పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఏఎంసీ డైరెక్టర్ నరసింహులు గ్రామ ముఖ్య నాయకులు కార్య కర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు సమగ్ర ఎరువుల యాజమాన్య కార్డులను ఇస్తాం

- మండల వ్యవసాయ అధికారి రాజు

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 27. మండలంలో భూ హక్కులు లేని సాగు చేస్తున్న ప్రతి రైతు కుటుంబానికి, గిరిజనేతరులకు పంటల నమోదు సమగ్ర ఎరువుల యాజమాన్యం కార్డులను పంపిణీ చేస్తామని మండల వ్యవసాయ అధికారి కే.రాజు అన్నారు. మండలంలోని రామచంద్రపురం గ్రామంలో రైతు వేదికలో భూమి హక్కు లేని సాగు చేస్తున్న రైతులకు రైతు కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగి పంటల సాగు చేస్తున్న ప్రతి రైతుకు సమగ్రంగా ఎరువుల పంపిణీ సక్రమంగా అందే విధంగా చర్యలు ఉంటాయని అన్నారు.రైతులు విత్తన కొనుగోలు బిల్లు,పహానీ జిరాక్స్,రేషన్ కార్డు జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, కలర్ ఫోటోతో వ్యవసాయ కార్యాలయనికి సంప్రదించి రైతు కార్డును పొందాలని తెలిపారు.ప్రతి రైతు కుటుంబానికి భూమి ఎంత ఉన్న కార్డు ఒకటి మాత్రమే ఇస్తామని తెలిపారు.దీని వలన రైతులకు ఎరువులు సక్రమంగా అందే విధంగా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని రైతులకు సాగు మెలకువలను ఇతర సలహా సూచనలను మండల వ్యవసాయ అధికారి వాట్సాప్ ఛానల్ ద్వారా ఎప్పటికప్పుడు సూచనలు,సలహాలు వారి మొబైల్ లో తెలుసుకొనవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు నాగరాజు,ఫయాజ్,అఖిల్ పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలి

## - విధుల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు
## - మండల తహాశీల్దార్ నాగరాజు



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 27.ప్రతి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రైతులకు ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు జరగాలని ఎప్పటికప్పుడు రైతుల వివరాలు ఆన్ లైన్ చేయాలని మండల తహాశీల్దార్ నాగరాజు సొసైటీ సిబ్బందిని ఆదేశించారు.గురువారం మండలంలోని జగ్గుతండ గ్రామ పంచాయతీ పరిధిలో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంట నష్టం కాకుండా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తేమ శాతం చూసి కొనుగోలు చేయాలని వాతావరణం దృష్ట్యా రైతులు కూడా తేమ శాతం వచ్చాకనే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలన్నారు.ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలోఅధికారులు కూడా అంతే బాధ్యతగా విధులు నిర్వహిం చాలన్నారు.ఈ కార్య క్రమంలో ఆర్ఐలు సందీప్,ఉపేందర్ సెంటర్ ఇంచార్జ్ ముధాకర్,రైతులు పాల్గొన్నారు.



## మొదలైన నామినేషన్ల పర్వం
- మొదటిరోజు 15 సర్పంచ్ నామినేషన్లు
- 11 వార్డు సభ్యుల నామినేషన్ల దాఖలు
- ఎంపీడీవో రఘురామకృష్ణా







లింగాలఘణపురం,నవంబర్ 27 మేజర్ న్యూస్ (సూర్య) : సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలంలో 6 క్లస్టర్ సెంటర్లుగా మొదటి విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా లింగాల ఘణపురం మండలంలో 21 గ్రామపంచాయతీలలో నామినేషన్ ప్రక్రియ కొనసాగింది.ఇందులో అన్ని గ్రామ పంచాయతీలకు 15 సర్పంచు నామినేషన్లు,11 వార్డు సభ్యుల నామినేషన్లు నమోదు అయ్యాయని ఎంపిడిఓ రఘురామ కృష్ణా తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ
# బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

## - మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 27. బయ్యారం మండలంలోని గంధంపల్లిలో గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ స్వగృహంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ భానోత్ హరిప్రియ నాయక్ పాల్గొని మాట్లాడుతూ మండలంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ప్రజలకు తెలుపాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమాన్ని మరిచిపోయిందని ప్రజలకు వివరించే ప్రయత్నం చేయాలన్నారు. పార్టీ బలోపేతం కోసం పట్టణ స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గెలిపే లక్ష్యంగా ముందుకు పోవాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అంగోత్ బిందు,బానోత్ మురళి కృష్ణ,గంగుల సత్య నారాయణ,లక్ష్మణ్ నాయక్,జక్కుల సునీల్,సతీష్, నాగరాజు,నాగజ్యోతి,కీర్తి ఉదయ్, జెర్పుల శ్రీనివాస్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన ఎంపిడిఓ దీపిక



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 27. మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ జిల్లా అధికారుల ఆదేశాలతో గురువారం బయ్యారం మండల ఎంపీడీఓ దీపిక మండలంలోని 26 పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. మండలంలో డిసెంబర్ నెల 14న రెండో విడతలో 29 గ్రామ పంచాయతీ స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బయ్యారం,అల్లి గూడెం, జగత్ రావు పేట,లక్ష్మీపురం,కస్తూరి నగరం తదితర పోలింగ్ స్టేషన్లను పరిశీలించినట్లు తెలిపారు.మండలంలో 29 పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అలీ,శ్రీధర్,ఉష,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.